epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
SAMAYAM

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 112 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 18 ఫిబ్రవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |



# నిందితుడిని వదిలిపెట్టేది లేదు

- మదనపల్లె ఘటన బాలిక తల్లిదండ్రులకు సీఎం చంద్రబాబు పరామర్శ
- బాలికపై అత్యాచారం చేసి హత్య చేసినట్లు అనుమానం
- నిందితుడిని కఠినంగా శిక్షిస్తామన్న హోం మంత్రి అనిత

**అమరావతి:** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఏడేళ్ల బాలిక దారుణ హత్యకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందిం చారు. ఆయన బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి పరామర్శిం చారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. మదనపల్లెలో మూడు రోజుల క్రితం అదృశ్యమైన ఏడేళ్ల బాలిక, చివరకు శవమై తేలింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, బాలిక మృతదేహాన్ని ఎదురింట్లో గుర్తించారు. ఆ ఇంట్లో నివసించే కులవర్ధన్ అనే వ్యక్తిపై అనుమానంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటన తెలియగానే స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ బాలిక కుటుంబ సభ్యులు, స్థానికులు మదనపల్లె–కదిరి బైపాస్ రోడ్డుపై ఆందోళనకు దిగారు. దీంతో వాహనాల

మిగతా 5 లో

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్




## నాణ్యమైన విద్యాసంస్థలకు నెలవుగా నగరం

- జీవవిజ్ఞాన రంగంలో 73,000 కోట్లకు పైగా పెట్టుబడులు
- రెండేళ్లుగా స్పష్టమైన విజన్‌తో ముందుకు వెళుతున్నాం
- బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్‌వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్‌కి కేంద్రంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్‌గా మారిందన్నారు. హైటెక్స్‌లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముం ఓదుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్–బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు.

మిగతా 2 లో




# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

- మార్చి చివరి నాటికి లబ్ధిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
- యుద్ధప్రాతిపదికన ఎంపిక
- ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ
- నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు
- హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక

3

# రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

## క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి

రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు.

- ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
- నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
- కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి

2






# నేటి నుంచి 4వ తెలంగాణ పోలీస్ క్రీడలు

2

# తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగులకు శుభవార్త

- ముస్లిం ఉద్యోగులకు గంట ముందుగా సెలవు
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు జారీ చేసిన ఉత్తర్వులు

13

# ఐబొమ్మ రవికి కఠిన షరతుల బెయిల్



- ఇంటర్నెట్ వాడడానికి నిషేధం
- కోర్టుక పాస్ పోర్టు సరెండర్
- విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు

టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం.

2

## విశాఖకు చేరిన 65 దేశాల

# నౌక దళాలు

- వైజాగ్ వేదికగా ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ
- హాజరైన రాష్ట్రపతి దౌపది ముర్ము
- మనదేశంలో మొదటి ఐఎఫ్ఆర్ 2001లో ముంబైలో నిర్వహించారు
- రెండవది 2016లో విశాఖలో జరిగింది

3





# ఘనంగా కేసీఆర్ బర్త్‌డే


తెలంగాణ భవన్‌లో 72 కిలోల భారీ కేక్ కట్ చేసిన నేతలు

3

# పెట్రోల్ పోసి మహిళ హత్యకు పన్నాగం

- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2






# సోషల్ మీడియాకు 'వయసు' కత్తెర

- కేంద్రం కీలక యోచన!
- చిన్నారుల వినియోగంపై పరిమితులు..
- టెక్ కంపెనీలతో చర్చలు
- డీప్‌ఫేక్‌లు, డిజిటల్ అడిక్షన్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు

సామాజిక మాధ్యమాల వినియోగం వల్ల తలెత్తుతున్న దుష్పరిణామాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతోంది. సోషల్ మీడియా వినియోగంపై వయసుల వారీ పరిమితులు (ఏజ్ బేస్డ్‌రిస్ట్రిక్షన్స్) విధించే దిశగా అడుగులు వేస్తోంది. ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో భాగంగా కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

4

# భారత్ - ఫ్రాన్స్ సరికొత్త రక్షణ శకం

4

- రూ. 3.25 లక్షల కోట్ల రఫేల్ మెగా డీల్‌పై ముందడుగు..
- 114 యుద్ధ విమానాల కొనుగోలుకు రంగం సిద్ధం
- 96 విమానాలు భారత్‌లోనే తయారీ!
- మెక్రాన్‌తో ముంబైలో మోదీ భేటీ



# తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు



మొదటి పేజీ తరువాయి

యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు. క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

## ఐబొమ్మ రవికి షరతులతో బెయిల్




**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** టాలీవుడ్‌తో పాటు ఇతర చిత్ర పరిశ్రమలను వణికించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' వ్యవస్థాపకుడు రవికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈ బెయిల్ సాధారణంగా కాకుండా అత్యంత కఠినమైన నిబంధనలతో కూడి ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా సాగుతున్న విచారణ అనంతరం, ఆయనకు ఉపశమనం కలిగిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కోర్టు పలు ఆంక్షలు విధించింది. ప్రధానంగా రవి ఇంటర్నెట్ వినియోగంపై కోర్టు పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది. ఆయన ఎలాంటి ఇంటర్నెట్ సౌకర్యాన్ని సొంతంగా వాడకూడదని, ఒకవేళ అత్యవసర పరిస్థితుల్లో వాడాల్సి వస్తే కేవలం పోలీసుల ముందస్తు అనుమతితో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. దీనితో పాటు నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా కట్టడి చేస్తూ, ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లకూడదని ఆదేశించింది. భద్రతా చర్యల్లో భాగంగా రవి తన పాస్‌పోర్ట్‌ను వెంటనే కోర్టులో డిపాజిట్ చేయాలని న్యాయస్థానం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే వాటిని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ చిత్ర పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని చేకూర్చారనే ఆరోపణలపై రవి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉన్నందున, ఆయన మళ్లీ వెబ్‌సైట్ నిర్వహణ లేదా పైరసీ పనులు చేపట్టకుండా ఉండేందుకే కోర్టు ఇంటర్నెట్‌పై ఇటువంటి అరుదైన , కఠినమైన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

## హర్యానా నిట్‌లో తెలంగాణ విద్యార్థి మృతి

### ఉరేసుకుని మృతి చెందినట్లు అనుమానం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** హర్యానాలోని కురుక్షేత్రలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లాకు చెందిన అంగోత్ శివ (19) నిట్ కురుక్షేత్రలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం మధ్యాహ్నం హాస్టల్ గదికి వెళ్లిన శివ.. భోజనానికి రాకపోవడంతో తోటి విద్యార్థులు గదికి వెళ్లి చూశారు. ఈ క్రమంలో, శివ.. సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉన్నట్లు సమాచారం. కళాశాల యాజమాన్యం దీనిని ఆత్మహత్యగా అనుమానిస్తోంది. విద్యార్థి మృతదేహాన్ని నిట్ సివిల్ హాస్పిటల్‌కు తరలించారు. అయితే, శివ మృతిపై కుటుంబ సభ్యులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నీట్ కురుక్షేత్ర క్యాంపస్ ముందు కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నారు. కనీసం ఆస్పత్రి లోపలికి కూడా సిబ్బంది అనుమతించని పరిస్థితి. తమ కుమారుడి మృతిపట్ల కాలేజీ యాజమాన్యం సరిగా స్పందించకపోవడంపై శివ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## పెట్రోల్ పోసి మహిళ హత్యకు పన్నాగం

### ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**మహబూబాబాద్, ఫిబ్రవరి 17:** వివాహితను ఓ ఉన్మాది హత్య చేసేందుకు యత్నించిన ఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడూరు మండలానికి చెందిన ఓ మహిళ తన భర్తతో మనస్పర్థల కారణంగా వేరుగా ఉంటుంది. ఇద్దరు పిల్లలను వసతిగృహంలో చదివిస్తూ స్థానికంగా కూరగాయల దుకాణం నడిపిస్తూ జీవిస్తోంది. ఈ క్రమంలో అంజయ్య అనే వ్యక్తి.. సదురు మహిళతో సాన్నిహిత్యం పెంచుకున్నాడు. తనను వివాహం చేసుకోవాలని ఆమెను వేధించడం మొదలుపెట్టాడు. దీంతో ఆమె తనకు ఇది వరకే వివాహమైందని.. భర్త, పిల్లలు ఉన్నారని చెప్పి హైదరాబాద్‌కు మకాం మార్చింది. ఇటీవల ఆ మహిళ మహబూబాబాద్‌లో ఉంటున్న తన తల్లి ఇంటికి వచ్చి ఉంటుంది. సమాచారం తెలుసుకున్న అంజయ్య అక్కడికి వచ్చి తనను నిరాకరించిందన్న కోపంతో ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ క్రమంలో అంజయ్యకు మంటలు అంటుకున్నాయి. ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు మొదట పట్టణ ప్రభుత్వ ఆస్పత్రికి, అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మహిళ తల్లి ఫిర్యాదు మేరకు అంజయ్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి




ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో-వరల్డ్‌గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఏఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టండి, మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్ , ఔషధాలను డిజైన్ చేయండి , క్లినికల్ అనలిటిక్స్‌ను నడపండి, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయండి, డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# రోడ్లు శుభ్రం లేకపోతే అధికారులపై చర్యలు

- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి
- ఫీల్డ్‌కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
- నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
- కొత్త మేయర్లు, చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :** రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, కమిషనర్లు, సిబ్బందిపై సీఎం సీరియస్ అయ్యారు. త్వరలోనే ప్రతి జోన్‌లో వ్యక్తిగతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని, అలాంటి వారిని సస్పెండ్ చేస్తానని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో పాటు మూడు కార్పొరేషన్లలో శానిటేషన్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు పైన అధ్యయనం చేయాలన్నారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట పీపీపీ విధానంలో స్కై వాక్ బ్రిడ్జిల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడ్వటైజింగ్ బోర్డుల ఏర్పాటుపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడకుండా చర్యలు ఉండాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వటైజింగ్ బోర్డులు కేటాయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అడ్వటైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని అధికారులకు సూచించారు. అనధికార అడ్వటైజింగ్ బోర్డులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి దీపాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ ఉండాలన్నారు. జంక్షన్‌ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. జీహెచ్ఎంసీ విభజన విషయంలో తలెత్తిన పలు సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# రేపు ఢిల్లీకి సీఎం బృందం

### కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీకి పిలుపు

### కేబినేట్‌లో మార్పులు, చేర్పులపై ఊహాగానాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ బృందం ఈ నెల 19న ఢిల్లీకి వెళ్లనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణలు, పార్టీ బలోపేతం , భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఏఐసీసీ అగ్ర నాయకత్వం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రివర్గంలోని పలువురు కీలక మంత్రులు ఈ పర్యటనలో పాల్గొనబోతున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ సమావేశంలో భాగస్వామి కానున్నారు. 19వ తేదీ ఉదయం ఢిల్లీకి చేరుకోనున్న వీరు, కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ , కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. రాష్ట్రంలో పాలన మొదలై రెండేళ్లు దాటిన క్రమంలో, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ భేటీ తర్వాత తెలంగాణ క్యాబినెట్‌లో మార్పులు లేదా చేర్పులు ఉండొచ్చనే ఊహాగానాలు కూడా రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఖాళీల భర్తీతో పాటు పలువురి మంత్రి పదవుల్లో మార్పులు చేర్పులు చోటుచేసుకునే వీలుందని అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా గ్యారెంటీల అమలు తీరుపై అధిష్టానం సమీక్షించనుంది. అలాగే ఇటీవల వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలపైనా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సంతృప్తితో ఉంది. ప్రభుత్వ పనితీరుతో పాటు పార్టీ నిర్మాణం, సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడం , పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపై అధిష్టానం దిశానిర్దేశర చేయనుంది. అలాగే విపక్షాల విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టడం , భవిష్యత్తు ఎన్నికల వ్యూహాల గురించి రాహుల్ గాంధీ స్వయంగా నాయకులకు సూచనలు చేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నాయకులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగానే 19వ తేదీ ఉదయం తెలంగాణ నేతలతో సమావేశమై, అదే రోజు సాయంత్రం మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో భేటీ కానుంది. రాష్ట్రంలో పార్టీ స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, ప్రభుత్వం , పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

# నేటి నుంచి 4వ తెలంగాణ పోలీస్ క్రీడలు

### సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్




**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ ఆతిథ్యమిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ తెలిపారు. ఫిబ్రవరి 18న సైబరాబాద్ కార్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. గచ్చిబౌలి స్టేడియం, దుర్గం చెరువు, ఎల్‌బి స్టేడియం, సైబరాబాద్ షూటింగ్ రేంజ్‌లలో వివిధ క్రీడా పోటీలు జరుగనున్నాయి. ఫిబ్రవరి 20న క్రీడాకారులందరితో కలిసి నిర్వహించే 'బడా ఖానా', సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. ఈ క్రీడలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించి, వసతి, భోజనం, రవాణా, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3 కమిషనరేట్లు, 7 పోలీస్ జోన్లు, అలాగే గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, రైల్వే పోలీస్, టీఎస్ఎస్పీ బెటాలియన్లు తదితర ప్రత్యేక విభాగాల నుంచి మొత్తం 2,532 మంది క్రీడాకారులు?? ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. వీరిలో 1,933 మంది పురుషులు, 599 మంది మహిళా సిబ్బంది ఉన్నారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడల్లో మొత్తం 31 రకాల పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడల్లో అ÷-లథెటిక్స్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, జుడో, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్, షూటింగ్, బ్యాడ్మింటన్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, క్రాస్ కంట్రీ, యోగా, ఆర్చరీ, సెపక్ తక్రా, సైక్లింగ్, ఫెన్సింగ్, మల్లఖాంబ్, పెన్కాక్ సిలాట్, తైక్వాండో, వుషు మరియు ట్రయాథ్లాన్ వంటి మొత్తం 31 రకాల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు వసతి, భోజనం, రవాణా, వైద్య సదు-పాయాలు పకడ్బందీగా కల్పించామని, ఈ క్రీడలు పోలీసు సిబ్బందిలో ఐక్యతను పెంపొందించడంతో పాటు వృత్తి ఒత్తిడికి ఉపశమనం కలిగిస్తాయని సీపీ పేర్కొన్నారు. క్రీడాకారుల సౌకర్యార్థం తెలంగాణ పోలీస్ అకాడమీ లోని బ్లాకుల్లో 806 పడకలతో వసతి కల్పించారు. అధికారుల హోదాను అనుసరించి ప్రత్యేక వసతి బ్లాకులు కేటాయించడమే కాకుండా, పౌష్టికాహారం అందించేలా మెనూను స్వయంగా పర్యవేక్షిస్తున్నామని సీపీ పేర్కొన్నారు. క్రీడల నిర్వహణ కోసం నియమించిన నోడల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, క్రీడాకారుల రవాణా, భోజనం మరియు వైద్య సదు-పాయాల విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సీపీ ఆదేశించారు. ఈ క్రీడలు పోలీసు సిబ్బందిలో ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు వృత్తిపరమైన ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తాయని ఆయన తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ బర్త్‌డే

- తెలంగాణ భవన్‌లో 72 కిలోల భారీ కేక్ కట్ చేసిన నేతలు
- ముమ్మాటికీ కేసీఆర్ 'తెలంగాణ జాతిపిత' : కేటీఆర్
- మూడేళ్ల తర్వాత వచ్చేది మా ప్రభుత్వమే.. మళ్లీ కేసీఆరే సీఎం: తలసాని ధీమా



**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీష్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ వయసును పురస్కరించుకుని పార్టీ నేతలు 72 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి కేటీఆర్ భావోద్వేగ ప్రసంగం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామన్న ప్రత్యర్థుల వ్యాఖ్యలపై మండిపడుతూ.. "తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు.. దాన్ని ఎవ్వరూ చెరపలేరు" అని స్పష్టం చేశారు. కేసీఆర్ ఎన్నడూ తానూ జాతిపితనని చెప్పుకోలేదని, తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చిన 'బాపు' లాంటి వ్యక్తి కాబట్టే ప్రజలు ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు. "తెలంగాణలో రెండు జాతులే ఉన్నాయి.. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండోది ద్రోహుల జాతి. కేసీఆర్ ఒక శిఖరం వంటి వారు" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించిన వ్యక్తిగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ప్రస్తుత పాలకులకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మూడేళ్ల తర్వాత మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ వైపు ఏకపక్షంగా లేవని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. వేడుకల్లో భాగంగా కేసీఆర్ ఉద్యమ ప్రస్థానం, పదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలపై రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని, తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్

- 7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం
- ఛైర్మన్‌గా శ్రవణ్ కుమార్ ఎన్నిక
- తొర్రూరు చేజారడంతో ఎర్రబెల్లి కన్నీరు



**మహబూబాబాద్, ఫిబ్రవరి 17:** ఉత్కంఠకు తెరదించుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం జరిగిన హోరాహోరీ పోరులో చివరకు అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థిని వరించింది. ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియలో ఇరు వర్గాల బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు 'లక్కీ డ్రా' పద్ధతిని అనుసరించారు. ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి, రెండో వార్డు సభ్యుడు శ్రవణ్ కుమార్ విజేతగా నిలిచారు. దీంతో ఎన్నికల అధికారి ఆయన పేరును అధికారికంగా ప్రకటించి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీని దక్కించుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకుంటుండగా, బీఆర్ఎస్ క్యాంప్‌లో విషాదం నెలకొంది. తొర్రూర్‌లో మొత్తం 16 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7 గెలుచుకోగా.. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్‌అఫీషియో ఓట్లతో కాంగ్రెస్ సంఖ్య 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు సమానం కావడంతో అధికారులు లాటరీ ద్వారా ఛైర్మన్‌ను నిర్ణయించారు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్‌అఫీషియో ఓటు చెల్లదంటూ బీఆర్ఎస్ శ్రేణులతో ఆందోళనకు దిగిన దయాకర్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను నర్సింహులుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎర్రబెల్లి మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. అయితే, తన రాజకీయ కంచుకోటగా భావించే తొర్రూరు మున్సిపాలిటీ చేజారిపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరులో బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తల కష్టాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రాణాలకు తెగించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేను ఇప్పుడు ఏం సమాధానం చెప్పాలని అంటూ ఆయన కంటతడి పెట్టారు. నాయకులు కేసీఆర్ అంటే ప్రజల్లో ఎంత అభిమానం ఉన్నా, అధికార పార్టీ సాగిస్తున్న అరాచకాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల వ్యవహారశైలిని ఎర్రబెల్లి తీవ్రంగా తప్పుబట్టారు. పోలీసులు కూడా అధికార పార్టీకి తొత్తులుగా మారి పనిచేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రస్తుతం జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే దీనికి ముగింపు పడుతుందని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా 'జై తెలంగాణ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

- మార్చి చివరి నాటికి లబ్దిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
- యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల ఎంపిక
- ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్య అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ
- నెలాఖులోగా ఇండ్ల స్థలాలు కలిగిన 28వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు
- హౌసింగ్ పాలసీపై అధికారులతో మంత్రుల సమీక్ష



**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** హైదరాబాద్ మహానగర పరిధిలోని పేదలకు గూడు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇండ్ల' నిర్మాణానికి సంబంధించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు. మంగళవారం సచివాలయంలో ఇన్‌ఛార్జ్ మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా మార్చి చివరి నాటికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నగరంలోని మురికివాడల్లో నివసించే నిరుపేదలు తమ జీవనోపాధి దృష్ట్యా దూర ప్రాంతాలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదని గుర్తించిన ప్రభుత్వం, వారి నివాస ప్రాంతాలకు సమీపంలోనే 5 నుంచి 10 అంతస్తుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని యోచిస్తోంది. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు, కలెక్టర్లు సమన్వయంతో పది రోజుల్లోగా అనువైన స్థలాలను గుర్తించి నివేదిక అందజేయాలని సూచించారు. ఇప్పటికే శిథిలావస్థకు చేరిన జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇండ్ల స్థానంలో కూడా నూతన గృహాలను నిర్మించే అంశాన్ని తదుపరి క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇక సొంతంగా ఇండ్ల స్థలాలు కలిగి ఉన్న 28 వేల మంది లబ్ధిదారులకు ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ఇండ్లను లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేస్తామని, మార్చి చివరి నాటికి అర్హులైన పేదలను గుర్తించి కేటాయింపులు పూర్తి చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. అదే సమయంలో బోగస్ లబ్ధిదారులను ఏరివేసి, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హులకే ఇండ్లు దక్కేలా చూడాలని ఆదేశించారు. మరోవైపు మధ్యతరగతి ప్రజల కోసం ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్ మధ్య ప్రాంతాల్లో ప్రత్యేక 'అఫర్డ్‌బుల్ హౌసింగ్ పాలసీ'ని తీసుకువస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. గతంలో కేపీహెచ్‌బీ తరహాలో నిర్మించిన విధంగానే మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరల్లో ఇండ్లు నిర్మించడానికి నాలుగు ప్రధాన ప్రాంతాల్లో స్థలాలను సేకరించాలని సూచించారు. ఈ సమీక్షలో హౌసింగ్ కార్యదర్శి వీపీ గౌతమ్, పలు జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# 20న గచ్చిబౌలి స్టేడియంలో సీఎం కప్ 2026



**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** ఫిబ్రవరి 20న గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభంకానున్న సీఎం కప్-2026 కార్యక్రమానికి హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివాసేనరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఓఆ సోనిబాలాదేవి ఆహ్వానించారు. తెలంగాణలోని పల్లె నుంచి పట్నం వరకు విద్యార్థులు, యువతీ,యువకుల్లో దాగి క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మొత్తం 44 రకాల క్రీడలను సీఎం కప్‌లో భాగంగా పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కీడలల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వంతో శారీరక దృఢత్వం మెరుగుపడుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. సీఎం కప్‌ను పాఠశాల విద్యనుంచి యూనివర్శిటీ స్థాయి విద్యార్థుల వరకు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు.



# శాంసంగ్ 'ఏఐ' ఫోన్ల జాతర

## భారత్‌లో ప్రీ-రిజర్వేషన్లు షురూ!

ఫిబ్రవరి 25న కాలిఫోర్నియాలో 'గెలాక్సీ అన్‌ప్యాక్డ్'

## రూ. 999 కే వీఐపీ పాస్

ముందుగా బుక్ చేసుకుంటే రూ. 2,699 విలువైన ప్రయోజనాలు

**గురుగ్రామ్, ఫిబ్రవరి 17:** ప్రపంచ స్మార్ట్‌ఫోన్ దిగ్గజం శాంసంగ్, తన అత్యంత శక్తివంతమైన ఏఐ (AI) ఫోన్లను మార్కెట్లోకి విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేసింది. తన తదుపరి తరం గెలాక్సీ 'ఎస్' సిరీస్ (Galaxy S26) ఫోన్లను ఫిబ్రవరి 25న కాలిఫోర్నియాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో జరగనున్న 'గెలాక్సీ అన్‌ప్యాక్డ్ 2026' వేదికపై ఆవిష్కరించనున్నట్లు సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో, భారతీయ వినియోగదారుల కోసం ప్రత్యేక ప్రీ-రిజర్వేషన్ విండోను శాంసంగ్ మంగళవారం ప్రారంభించింది.

### కేవలం రూ. 999 తో రిజర్వేషన్

భారత మార్కెట్లో తన పట్టును మరింత బలోపేతం చేసుకునే దిశగా శాంసంగ్ ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించింది. ఆసక్తి ఉన్న వినియోగదారులు రూ.999 టోకెన్ అమౌంట్ (రీఫండబుల్) చెల్లించి తమ పేరును రిజర్వ్ చేసుకోవచ్చు. దీని ద్వారా కస్టమర్లకు 'నెక్స్ట్ గెలాక్సీ వీఐపీ పాస్' లభిస్తుంది. శాంసంగ్ అధికారిక వెబ్‌సైట్ (Samsung.com), శాంసంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లు, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన రిటైల్ కేంద్రాల నుంచి బుకింగ్ చేసుకునే సదుపాయం ఉంది.

### బంపర్ ఆఫర్లు.. ప్రయోజనాలు


ముందుగా రిజర్వ్ చేసుకున్న వినియోగదారులకు ఫోన్ కొనుగోలు సమయంలో రూ.2,699 విలువైన ఈ-స్టోర్ వోచర్లు లభిస్తాయని సంస్థ తెలిపింది. వీటితో పాటు పాత ఫోన్ల మార్పిడిపై అత్యుత్తమ ఎక్స్ఛేంజ్ విలువ, ప్రత్యేక రంగుల ఎంపిక, మరియు శాంసంగ్ కేర్ ప్లస్ (ఋఎంబఅస్త్ర ఋతీవం) వంటి సదుపాయాలను రాయితీ ధరకే పొందే అవకాశం ఉంది.

### ఏఐ యుగంలో కొత్త విప్లవం

ఈ ఏడాది లాంచ్ కాబోయే ఫోన్లు కేవలం హార్డ్‌వేర్ పరంగానే కాకుండా, సాఫ్ట్‌వేర్ పరంగా 'గెలాక్సీ ఏఐ' (Galaxy AI) తో సరికొత్త విప్లవాన్ని సృష్టించనున్నాయి. రోజువారీ పనులను సులభతరం చేసేలా, వినియోగదారుల అవసరాలను ఇట్టే గుర్తించేలా ఈ ఫోన్లను రూపొందించినట్లు శాంసంగ్ పేర్కొంది. ముఖ్యంగా కెమెరాలో ఏఐ ఆధారిత పోస్ట్ ప్రాసెసింగ్, లో-లైట్ వీడియో క్యాప్చర్ వంటి ఫీచర్లు ఫోటోగ్రఫీ ప్రియులను ఆకట్టుకోనున్నాయి.

### అంచనా వేస్తున్న మోడళ్లు

ఫిబ్రవరి 25న జరగబోయే ఈవెంట్‌లో గెలాక్సీ ఎస్26, ఎస్26 ప్లస్ మరియు ప్రీమియం మోడల్ అయిన గెలాక్సీ ఎస్26 అల్ట్రాలను శాంసంగ్ విడుదల చేయనుంది. అల్ట్రా మోడల్‌లో క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 చిప్‌సెట్ మరియు అధునాతన డిస్‌ప్లే టెక్నాలజీని ఆశించవచ్చు.




# మున్సిపల్ చైర్మన్ల ఎన్నికలో అక్రమాలు

ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యాలపై మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీం పట్నం ఎన్నిక స్టే అంశం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..116 మున్సిపాలిటీ ,7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరిగాయి. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసి, దాడులు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు సజావుగా జరగలేదు. ఇవాళ చైర్మన్ ఎన్నికలో సైతం దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. జనగామలో మహిళా కౌన్సిలర్ చేయి పట్టి లాగారు. వాళ్లకు అనుకూలంగా ఉంటే అనౌన్స్ చేస్తున్నారు. లేదంటే దాడులు, వాయిదాలు వేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం పనితీరు నామ్ కే వాస్తేగా ఉంది. ఇబ్రహీంపట్నంలో ఎన్నిక అయ్యాక కోర్టు స్టే అని ఆపారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. 30 మున్సిపాలిటీ లో హంగ్ వచ్చినా ఇష్టానుసారంగా ప్రవర్తించారు. పోలీసులను ఉపయోగించి వాళ్లకు అనుకూలంగా ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. గవర్నమెంట్ సంస్థలాగా ఎన్నికల సంఘం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.



సంపాదకీయం

# వన్యప్రాణులను కాపాడుకుందాం!

వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయంటే.. అవి దారి తప్పాయని కాదు, మనం వాటి దారిని మూసేశామని అర్థం. నేడు పులులు గడప వరకు వస్తున్నాయి, ఏనుగులు పంట పొలాలను తొక్కుతున్నాయి, కోతులు ఇళ్లపై పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే ప్రకృతి మనిషిపై తిరుగుబాటు చేస్తోందా అన్న సందేహం కలగక మానదు. నిజానికి, ఇది ప్రకృతి చేస్తున్న తిరుగుబాటు కాదు.. మనిషి చేస్తున్న విధ్వంసానికి ప్రకృతి ఇస్తున్న ప్రతిస్పందన మాత్రమే.

ఇటీవల పెద్దపులుల జనావాసాల్లోకి వచ్చి హడలెత్తించాయి. అడపాదడపా చిరుతలు వస్తూనే ఉన్నాయి. అక్కడక్కడా ఎలుగుబంట్లు దాడి చేస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అడవి పందులు, జింకలు పంటలపై దాడులు చేస్తున్నాయి. ఏనుగులు కూడా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ఇకపోతే కోతుల దాడికి హద్దే లేకుండా పోయింది. ఇలా ఇవన్నీ జనావాసాల్లో ఎందుకు వస్తున్నాయో జనాలు ఆలోచించడంలేదు. ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇవన్నీ ఇలా జనావాసాల మీద పడడానికి కారణం మనమే. అడవులను, కొండలను ధ్వంసం చేసిన పాపానికి భయాన్ని అనుభవిస్తున్నాం. ఇప్పటికీ ఈ విధ్వంసం ఆగడం లేదు. ఆపాలన్న ఆలోచన రావడం లేదు. మనమే ప్రకృతిని ఇలా విధ్వంసం చేస్తూ పోతే ఇకముందు తరాలు ఇంతకు మించి దారుణాలు ఎదదుర్కోక తప్పదు. వానరాలు ఊళ్లమీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా సంచరించే పులులు, చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు వంటి వన్యమృగాలు ఇవాళ మన గడప వరకూ వచ్చేస్తున్నాయి. వన్య ప్రాణులు అడవి దాటి, జనారణ్యంలోకి రావడానికి ప్రధాన కారణం? మనం అడవిగా భావిస్తున్న ప్రాంతంలో అవి జీవించలేకపోవడం. వాటికి కావాల్సిన ఆహారం, నీరు సమృద్ధిగా వుంటే, అవి బిక్కుబిక్కుమంటూ రోడ్ల మీదకు రావు. మనిషిలోని నాగరిక లాభాపేక్ష వృక్ష, జంతు, పక్షి జాతుల క్షీణతకు దారితీస్తోంది. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్ర కీలకం. కానీ, భారతదేశంలో జనాభా విస్ఫోటనం వల్ల వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, రోడ్లు, రైలు మార్గాల అభివృద్ధి వంటి కార్యకలాపాలతో అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా పర్యావరణ సమతుల్యత లోపిస్తోంది. వన్య మృగాలను చూసినప్పుడు, వాటిని హింసించకుండా అధికారులకు తెలియజేసే ప్రయత్నాలు రావాలి. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నడపాలి. సంబంధిత ప్రభుత్వ శాఖలు సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడం, ప్రజలు ఆత్మరక్షణ చేసుకుంటూనే, హింసకు దూరంగా ఉండి అధికారులకు సమాచారం అందించడం అత్యవసరం. కేరళలో 'వన్యమృగ బీటర్లు' వంటి స్వచ్ఛంద సంఘాలు వన్య మృగాలను పట్టి, అడవుల్లో విడిచిపెడతారు. అలాగే, సోలార్ ఫెన్సింగ్, బయోఫెన్సింగ్ వాడుతారు. వన్యప్రాణులను మన 'అతిథులు'గా చూడాలి. వాటిని తిరిగి అడవిలోకి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అడవుల పునరుద్ధరణకు పూనుకోవాలి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పర్యావరణం పట్ల అవగాహన కలిగించాలి. మనిషిని, వన్యమృగాన్ని రక్షించే ఏకైక మార్గం?అడవులను, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న సంగతి గుర్తించాలి. అడవులను నరికివేయడం,ఖనిజాల వెలికితీత పేరుతో కొండలను ధ్వంసం చేయడం వల్ల జరుగుతున్న దుష్పరిణామం ఇది. సహజవనరులను దోచుకోవడానికి అటవీ భూములను కట్టబెట్టడం, అభివృద్ధి పేరుతో ప్రకృతి సిద్ధమైన సహజ ఆవాసాలను, టూరిజం పేరుతో కొండలు, గుట్టలను ఛిద్రం చేయడం వంటి దుశ్చర్యల ఫలితమే ఈ ఫలితం అని గుర్తించాలి. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని అటవీ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం వన్యమృగాల దూకుడు మాత్రమే కాదు, మనిషి దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన కూడా! అ వన్యప్రాణుల వలసకు మూల కారణం మానవాభివృద్ధి తెచ్చిన దురాశ. దేశంలో 1951లో 40.4 శాతం అటవీప్రాంతం ఉండగా, ఇప్పుడది 21.7 శాతానికి తగ్గినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్టులు, మైనింగ్, రోడ్లు, రియల్ ఎస్టేట్‌లు సహజ అడవులను మింగేస్తున్నాయి. దాదాపు 70 శాతం మంది భారతీయులు అడవులకు సమీపంలోనే నివసిస్తున్నారు. మనిషి- వన్యప్రాణుల సంఘర్షణ వల్ల ప్రతి సంవత్సరం 500 మందికి పైగా మరణిస్తున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇది వందలాది వన్యమగాల మరణాలకూ కారణమౌతోంది. 'భూమి మనందరి ఆస్తి కాదు'. కానీ మనం అడవులను సొంత 'ఆస్తి'గా భావిస్తూ విధ్వంసానికి పాల్పడుతుండటం వల్లే ప్రకృతి తిరుగుబాటు చేస్తోంది. ఇటీవల తెలంగాణ,తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు కొన్ని రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసిందో పెద్దపులి. ఎట్టకేలకు అటవీశాఖ సిబ్బంది దానికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి పట్టుకున్నారు. తెలంగాణలోని జనగామ, సిద్ధిపేట జిల్లాల పరిధిలోనూ పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి పులి తదితర జంతుజాలం వచ్చేస్తున్నాయి. ఏనుగులు సైతం పంట పొలాల్లోకి వచ్చి ధ్వంసం చేస్తున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. నెమళ్లు వంటి అరుదైన పక్షులకూ భద్రత లేకుండాపోయింది. ఇది సహజ పర్యావరణ వ్యవస్థలను భంగపరచడంతో పాటు, జీవవైవిధ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఒక చెట్టు పడిపోతే పది చెట్లను నాటడం అలవాటు చేయాలి. ఇప్పుడు దేశానికి కావాల్సింది అటవీ సంరక్షణ, ప్రకృతి విధ్వంసం ఆపడం. అడవుల నరికివేతను అరికట్టాలన్న దృఢనిర్ణయం, మానవుల నుంచి రక్షణ కల్పించడం అన్నది ఉద్యమంగా సాగాలి. ప్రకృతి మనకు ఇచ్చిన బహుమతి అడవి. మనం దాన్ని కాపాడుకోవడం ద్వారా మనలను మనం రక్షించుకోవాలి. ప్రకృతిపై మనిషికి అధికారం లేదు. బాధ్యత మాత్రమే వుంది అన్న విషయాన్ని గుర్తించాలి. అప్పుడే వన్యప్రాణులకు రక్షణ ఉంటుంది.

# భారత్ - ఫ్రాన్స్ సరికొత్త రక్షణ శకం

- రూ. 3.25 లక్షల కోట్ల రఫేల్ మెగా డీల్‌పై ముందడుగు..
- 114 యుద్ధ విమానాల కొనుగోలుకు రంగం సిద్ధం..
- 96 విమానాలు భారత్‌లోనే తయారీ!
- మెక్రాన్‌తో ముంబైలో మోదీ భేటీ



**ముంబై, ఫిబ్రవరి 17:** భారత పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముంబైలో భేటీ అయ్యారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి మెక్రాన్ ముంబైకి వచ్చారు. దీంతో ప్రధాని మోదీ మహారాష్ట్ర లోక్‌భవన్‌కు మంగళవారం మధ్యాహ్నం చేరుకుని మెక్రాన్‌కు సాదర స్వాగతం పలికారు. లోక్‌భవన్ వద్ద ప్రధానికి మహారాష్ట్ర, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ స్వాగతం పలికారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌తో సమావేశమయ్యేందుకు ప్రధానమంత్రి మోదీ మహారాష్ట్ర భవన్‌కు చేరుకున్నారని, ఆయనకు సాదర స్వాగతం పలికామని ఆచార దేవ్‌వ్రత్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. మెక్రాన్ తన పర్యటనలో భాగంగా ఫస్ట్ లేడీ బ్రిగిట్టె మెక్రాన్‌తో కలిసి మంగళవారం ఉదయం తేజ్ హోటల్ వద్ద 2008 ముంబై ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. మెక్రాన్ పర్యటనను స్వాగతిస్తూ ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా మంగళవారం ఉదయం పోస్ట్ పెట్టారు. మెక్రాన్‌కు స్వాగతమని, ఈ పర్యటనలో భారత్-ఫ్రాన్స్ సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య చర్చలు వివిధ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రపంచ పురోగతికి దోహదం చేస్తాయని విశ్వసిస్తున్నామని అన్నారు. ముంబై, ఢిల్లీలో మెక్రాన్‌తో భేటీ అయ్యేందుకు ఎదురుచూస్తున్నట్టు మోదీ పేర్కొన్నారు. మెక్రాన్ భారత్ పర్యటనలో భాగంగా ఈనెల 19న ఢిల్లీలో జరిగే 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొంటారు. మెక్రాన్-మోదీ మధ్య జరిగే ద్వైపాక్షిక చర్చల్లో భారత్‌కు 114 రఫేల్ యుద్ధ విమానాల సరాఫరాకు ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. రూ.3.25 లక్షల కోట్ల విలువైన ఈ ఒప్పందం దేశ చరిత్రలోనే అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలువనుంది.

# సోషల్ మీడియాకు 'వయసు' కత్తెర

- కేంద్రం కీలక యోచన!
- చిన్నారుల వినియోగంపై పరిమితులు..
- టెక్ కంపెనీలతో చర్చలు
- డీప్‌ఫేక్‌లు, డిజిటల్ అడిక్షన్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** సామాజిక మాధ్యమాల వినియోగం వల్ల తలెత్తుతున్న దుష్పరిణామాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతోంది. సోషల్ మీడియా వినియోగంపై వయసుల వారీ పరిమితులు (ఏజ్‌బేస్డ్‌రిస్ట్రిక్షన్స్) విధించే దిశగా అడుగులు వేస్తోంది. ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో భాగంగా కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

### అవసరమని భావిస్తున్నాం: కేంద్ర మంత్రి

ప్రస్తుతం సోషల్ మీడియా వేదికలపై డీప్‌ఫేక్‌లు, అసభ్యకర కంటెంట్ పెరుగుతున్న నేపథ్యంలో వయసు ఆధారిత నియంత్రణలు తప్పనిసరి అని మంత్రి పేర్కొన్నారు. "మేం ప్రస్తుతం వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లతో చర్చలు జరుపుతున్నాం. ఇప్పటికే ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ వంటి దేశాలు చిన్నారుల సోషల్ మీడియా వినియోగంపై నిషేధం లేదా కఠిన నియంత్రణలు విధించాయి. భారతదేశంలో కూడా ఇటువంటి నియంత్రణ వ్యవస్థ అవసరమని మేము భావిస్తున్నాం" అని ఆయన వివరించారు. ఇటీవల బడ్జెట్ సందర్భంగా ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే కూడా దేశంలో పెరుగుతున్న 'డిజిటల్ అడిక్షన్'పై ఆందోళన వ్యక్తం చేసింది. యువతలో స్మార్ట్‌ఫోన్ల వ్యసనాన్ని తగ్గించేందుకు వయసు ఆధారిత సోషల్ మీడియా అందుబాటు వ్యవస్థ ఉండాలని సిఫార్సు చేసింది. పలువురు ఎంపీలు సైతం పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తడం గమనార్హం. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రాథమిక సంప్రదింపుల దశలో ఉంది. కాగా, వినియోగదారుల వయసును ఎలా నిర్ధారించాలి? చిన్నారులకు హానికరమైన కంటెంట్ చేరకుండా టెక్ సంస్థలు ఎటువంటి సాంకేతిక మార్పులు చేయాలి? అనే అంశాలపై ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించి ఒక సమగ్రమైన మార్గదర్శకాలను కేంద్రం విడుదల చేసే అవకాశం ఉంది.



# ప్రత్యూష కేసులో సిద్ధార్థరెడ్డికి చుక్కెదురు

### నాలుగు వారాల్లో లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడు సిద్ధార్థ రెడ్డికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నాలుగు వారాల్లో పోలీసుల ఎదుట లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు విధించిన రెండేళ్ల శిక్షను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. పోస్టుమార్టంను అన్ ప్రొఫెషనల్‌గా నిర్వహించారని ఉన్నతన్యాయస్థానం వ్యాఖ్యానించింది. కాగా, 2002 ఫిబ్రవరి 23న నటి ప్రత్యూష, ఆమె ప్రియుడు సిద్ధార్థ రెడ్డి కలిసి పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ తాగడం తీవ్ర కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రత్యూష మరుసటి రోజు మరణించగా.. సిద్ధార్థ రెడ్డి చికిత్స తర్వాత కోలుకున్నాడు. ఇది ఆత్మహత్యాయత్నమా లేక ఆత్మహత్యకు ప్రేరేపించడమా అనే దానిపై వివాదం చెలరేగింది. ఇది హత్యే అని ప్రత్యూష తల్లి సరోజినీ దేవి ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు తర్వాత సిద్ధార్థ రెడ్డిపై సెక్షన్ 306 కింద కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో 2004లో సిద్ధార్థ రెడ్డికి సెషన్స్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. 2011లో హైకోర్టు.. ఈ శిక్షను రెండేళ్లకు తగ్గించి, రూ.50,000 జరిమానా విధించింది. ఈ తీర్పుపై సిద్ధార్థ రెడ్డి, ప్రత్యూష తల్లి ఇద్దరూ 2012లో సుప్రీం కోర్టులో అప్పీల్ చేశారు. హైకోర్టు విధించిన జైలుశిక్షను సవాలు చేస్తూ నిందితుడు సిద్ధార్థరెడ్డి, అతడికి శిక్ష పెంచాలంటూ నటి ప్రత్యూష తల్లి సరోజిని సుప్రీంను ఆశ్రయించారు. 2025 నవంబర్‌లో వాదనలు విన్న సుప్రీంకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తుది తీర్పు ఇచ్చింది. సిద్ధార్థ రెడ్డి పిటిషన్‌ను తిరస్కరించిన ధర్మాసనం.. హైకోర్టు శిక్షను సమర్థించింది.

# స్వల్పంగా తగ్గిన బంగారం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** వివాహాది శుభకార్యాల సీజన్ మొదలైన వేళ బంగారం ధరలు స్వల్పంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న పరిణామాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు వరుసగా రెండో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. మంగళవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధరపై ఏకంగా రూ.1,530 తగ్గి రూ.1,54,910 వద్ద కొనసాగుతోంది. గడచిన రెండు రోజుల్లో రూ.2,840 మేర ధర తగ్గడం విశేషం.



# ఇతర దేశాల ఆదేశాలు ఇక్కడ పనిచేయవు

### బంగ్లా సార్వభౌమాధికారంలో వేలుపెట్టనీయం

### భారత్ లక్ష్యంగా విమర్శలు చేసిన యూనస్

**ఢాకా, ఫిబ్రవరి 17:** బంగ్లాదేశ్‌లో రాడికల్ శక్తులకు సహాయం చేయడం, మైనారిటీ హిందువులను రక్షించడంలో విఫలమయ్యారని విమర్శలు ఎదుర్కొంటున్న బంగ్లా తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్ దిగిపోతూ భారత్‌పై తన అక్కసును వెళ్లగక్కారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని ధిక్కరిస్తూ, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 2024లో హసీనా తన పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చిన తర్వాత యూనస్ అధికారం చేపట్టి బంగ్లాలో భారత వ్యతిరేకతను పెంచి పోషించాడు. తాజాగా ఆయన చేసిన ప్రసంగంలో భారత్‌పై తన వ్యతిరేకతను వెల్లడించారు. విదేశాంగ విధానంలో బంగ్లాదేశ్ సార్వభౌమాధికారం, గౌరవం, స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందిందని, ఇకపై ఇతర దేశాల ఆదేశాలపై పనిచేయదని చెప్పారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటూ ఈ వ్యాఖ్యలు చేశాడు. భూటాన్, నేపాల్, 'సెవెన్ సిస్టర్స్'తో బంగ్లాదేశ్ అపారమైన ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉందని చెప్పారు. భారతదేశంలోని అంతర్భాగమైన 7 ఈశాన్య రాష్ట్రాలను ఉద్దేశించి యూనస్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో చైనా, జపాన్, యూఎస్ఏ, యూరప్‌తో బంగ్లా సంబంధాలను పెంచానని, భారతదేశ వ్యూహాత్మక 'సిలిగురి కారిడార్'కు సమీపంలోని తీస్తా నదిపై చైనా సహాయంతో ప్రాజెక్టులు కడుతున్నామని చెప్పారు. ఇదే కాకుండా బంగ్లాదేశ్ సైన్యాన్ని విదేశాల దురాక్రమణను ఎదుర్కోవడానికి బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. ఇది భారత్‌ను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యగా పరిగణిస్తున్నారు. తాజాగా జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) సంచలన విజయం సాధించింది. ఆ పార్టీ అధ్యక్షుడు తారిఖ్ రెహ్మాన్, బంగ్లాదేశ్ ప్రధానిగా 17న ప్రమాణస్వీకారం చేశారు. అయితే, దిగిపోతూ కూడా యూనస్ తన భారత వ్యతిరేకతను దాచుకోలేదు. పరోక్షంగా భారత్‌తో బంగ్లా సంబంధాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారు.

# పాపం... కొణతాల..

**విశాఖపట్టణం :** సీనియర్ మోస్ట్ లీడర్. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీగా పేరున్న నేత.. గతంలో ఓసారి మంత్రి అయ్యారు. గత రెండేళ్లుగా అమాత్య యోగంపై తెగ ఆశలు పెట్టుకు న్నారు. కానీ ఆయన అంచనాలు తలకిందులు అవుతూ వస్తున్నాయి. దీంతో ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఆ పొలిటీషియన్ తన స్టైల్‌ను మార్చేశారన్న టాక్ వినిపిస్తోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇప్పుడున్న పొలిటీషియన్లందరి కంటే ఆయన చాలా సీనియర్. ఒకప్పుడు జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పేవారు. 1989లోనే ఫస్ట్ టైమ్ కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత అదే సీటు నుంచి మరోసారి ఎంపీ అయ్యారు. ఇక 2004లో ఎమ్మెల్యే అయి ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ఏకైక మంత్రిగా ఐదేళ్లు తన హవా నడిపించారు కొణతాల. ఇక 2009లో ఓడిపోవడంతో ఆయన పొలిటికల్ గ్రాఫ్ ఎత్తు పల్లాలు చూడాల్సి వచ్చింది. అప్పుడు గనుక కొణతాల గెలిచి ఉండి ఉంటే రాజకీయం వేరేగా ఉండేదని చెప్తుంటారు.2009లో ఓటమితో పదిహేనేళ్ల పాటు పొలిటికల్‌గా చాలా ఇబ్బందులను ఫేస్ చేశారు కొణతాల. అయితేనేం 2024లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలిచి మరీ కొణతాలకు సీటు ఇచ్చారు. అలా ఆయనకు తిరిగి ఎమ్మెల్యేగా చాన్స్ దక్కింది. అయితే ఒకప్పుడు విశాఖ జిల్లాలో సింగిల్ హ్యాండ్ గణేష్‌లాగా హవా నడిపించిన కొణతాల..ఇప్పుడు అందరిలానే ఎమ్మెల్యేగా ఉండిపోవాల్సి వచ్చింది. కానీ బ్యాక్ గ్రౌండ్ చూస్తే మాత్రం అయ్యో..అంత పెద్ద నాయకుడు ఇలా ఉండిపోయారేంటన్న చర్చ కూడా నడుస్తుంది.అయితే ఇప్పుడు జనసేనలో సీనియర్ మోస్ట్ లీడర్లలో అనకాపల్లి జిల్లాకు చెందిన కొణతాల రామకృష్ణ ఒకరు. ఈ క్రమంలో విశాఖ జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర పాలిటిక్స్‌పై పూర్తి అవగాహన ఉన్న కొణతాలకు మంత్రి పదవి దక్కుతుందని అంతా ఊహించారు. పైగా బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిగా ఉన్నారాయన. ఆ సామాజికవర్గానికి 25 ఏళ్ల క్రితం చివరి సారిగా మంత్రి యోగం దక్కింది. మళ్లీ ఇంతవరకూ ఆ ఛాన్స్ రానే లేదు. దాంతో విశాఖలో అనేక నియోజకవర్గాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చూపించగల గవర సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. కానీ అది ఎందుకో కుదరలేదు.ఇక ఈ ఏడాది మధ్యలో మంత్రి వర్గ విస్తరణ జరగబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. దాంతో అనకాపల్లి జిల్లా నుంచి కొణతాల రామకృష్ణకు జనసేన కోటాలో మంత్రి పదవి ఖాయమని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం జనసేనలో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చారు. పార్టీకి మరో మంత్రిపదవి దక్కితే అది నాగబాబుకు ఇస్తారనే చర్చ ఉండేది. అయితే ఒకే కులానికి ..ఒకే కుటుంబానికి అన్ని పదవులు ఇచ్చారన్న విమర్శలు ఫేస్ చేయాల్సి వస్తుందని జనసేన అధినాయకత్వమే..నాగబాబును మంత్రి చేయాలనుకున్న డెసిషన్‌ను వెనక్కి తీసుకున్నట్లు చెబుతుంటారు. దీంతో బీసీల నుంచి కీలక నేతకు మంత్రి పదవి ఇస్తే బాగుంటుందన్న ఆలోచన జనసేనలో ఉందని అంటున్నారు. పైగా గోదావరి జిల్లాల తర్వాత ఉత్తరాంధ్ర జిల్లాలలో జనసేనకు మంచి బలం ఉంది. ఆరు ఎమ్మెల్యే సీట్లను ఇక్కడ ఆ పార్టీ గెలుచుకుంది. ఫ్యూచర్ పాలిటిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని కొణతాలకు మంత్రి పదవి ఇవ్వొచ్చన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మంత్రి పదవి రేసులో కొణతాల ఉన్నారని చర్చ జరుగుతున్న వేళ..బడ్జెట్ సమావేశాలలో ఆయన ఏకంగా సీఎం చంద్రబాబు ఫ్యామిలీ మొత్తాన్ని పొగిడేశారు. చంద్రబాబు, లోకేశ్‌ను మాత్రమే కాదు భువనేశ్వరి, బ్రాహ్మణి, ఆఖరికి దేవాంశ్‌ను కూడా పొగడ్తలతో ముంచెత్తారు కొణతాల. ఒకే కుటుంబంలో అందరూ ప్రతిభావంతులే అని కొణతాల చెప్పుకొచ్చారు. ఈ మధ్య ఆ కుటుంబంలోని వారంతా వివిధ రంగాల్లో సత్తా చాటి అవార్డులు అందుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేసి చర్చకు తెరదీశారు. అయితే ఉన్నట్లుండి ఆయన చంద్రబాబు కుటుంబాన్ని మొత్తం పొగిడేయడం హాట్ టాపిక్ అవుతోంది. పైగా జనసేన ఎమ్మెల్యేగా ఉంటూ టీడీపీ వారి కంటే ఎక్కువగా బాబు కుటుంబాన్ని కొణతాల పొగడటం వెనక మంత్రి పదవి కోరికలు ఉన్నాయా అన్న చర్చ సాగుతోంది.కొణతాలకు మంత్రి పదవి ఇవ్వాలా? వద్దా? అనేది పవన్ నిర్ణయమని..కొణతాల చంద్రబాబును పొగిడింది మంత్రి అందుకోసమేనన్న ప్రచారం సరికాదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా తన పొలిటికల్ ట్రాక్ రికార్డ్‌లో ఎప్పుడూ రెబల్ స్టార్‌గా ఉన్న కొణతాల..గతంలో ఎప్పుడూ ఇంతలా ఎవరినీ పొగడలేదన్న చర్చ మాత్రం ఆసక్తికరంగా మారింది.



# రోజుకో ఏడుగురు ఎమ్మెల్యేలతో భేటీ

**విజయవాడ :** పవర్‌లోకి వచ్చి ఆల్రెడీ ఇరవై నెలలు అవుతుంది. ఇప్పటిదాకా అభివృద్ధి, సంక్షేమంపైనే ఫుల్ ఫోకస్ నడిచింది. త్వరలోనే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎలక్షన్స్ రాబోతున్నాయ్. ఇప్పుడు పార్టీపై కాన్సన్‌ట్రేషన్ షిఫ్ట్ చేశారు సీఎం చంద్రబాబు నియోజకవర్గంలో సమస్యలు ఏంటి.?ప్రజల్లో ప్రభుత్వంపై ఎలాంటి ఒపీనియన్ ఉంది.? స్థానికంగా ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేశారా.? మీకేం కావాలి.? పార్టీ పరంగా ఏం చేయాలి.? ప్రభుత్వ పరంగా చేసి పెట్టాల్సిన పనులు ఏంటి.? మీ వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నాయా.? అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు..తప్పులు సరిదిద్దుకునేందుకు అవకాశం ఇవ్వలేదనే విమర్శలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే పనిలో పడ్డారట. అసలే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ నడుస్తుంది. ఎమ్మెల్యేలంతా 9 గంటల వరకు సభలో ఉండాలని ఇప్పటికే బాబు ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలంతా బడ్జెట్ సమావేశాలు అయిపోయే వరకు విజయవాడలోనే ఉండే అవకాశం ఉంది. దీంతో ఇదే సమయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వరుసగా భేటీ అవుతూ..ఎక్కడికక్కడ సమస్యలకు చెక్ పెట్టి.. అంతా సెట్ చేసే ప్లాన్ చేస్తున్నారట.అటు మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజూ ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో డిన్నర్ మీట్ అవుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకూ ఈ భేటీలు జరగనున్నాయి. రోజూ ఒక్కో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబసభ్యులతో నారా లోకేశ్ డిన్నర్ భేటీలు కంటిన్యూ కాబోతున్నాయి. నారా లోకేష్‌తో జరిగే ఈ డిన్నర్ మీట్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా వారి కుటుంబసభ్యులు కూడా హాజరవుతున్నారుఈ విందు సమావేశాల్లో నియోజక వర్గాల్లోని సమస్యలపై చర్చించడంతో పాటు..ఎమ్మెల్యేలతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తుందని నారా లోకేశ్ భావిస్తు న్నారు. ఇలా అటు సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులకు డైరెక్షన్స్ ఇస్తూ..ఫ్యూచర్ పాలిటిక్స్‌పై దిశానిర్దేశం చేస్తున్నారట. లోకేశ్ అయితే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బాండింగ్ పెంచుకునేలా..కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చేస్తుంటే..ఎక్కడా అసంతృప్తులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారటగత ప్రభుత్వ హయాంలో సీఎం అపాయింట్మెంట్ దొరకడం లేదంటూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా గగ్గోలు పెట్టినట్లు కథనాలొచ్చాయి. పైగా తమ హయాంలో సీఎంవో నడపాల్సినంత గొప్పగా నడపలేకపోయామని వైసీపీ నేతలే చెప్తుంటారు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందనే ఆవేదనతో కొంతమంది ఎమ్మెల్యేలు కక్కలేక, మింగలేక మిన్నకుం డిపోయి ఎన్నికల తర్వాత బరస్ట్ అయిపోయారు.మరికొందరు అయితే ముందు నుంచే ఆఫ్ ది రికార్డ్‌లో తమ ఆగ్రహాన్ని, ఫ్రస్ట్రేషన్‌ను వెళ్లగక్కిన సందర్భాలున్నాయి. అయితే తమ పార్టీలో, ప్రభుత్వంలో పరిస్థితికి తావు లేకుండా అటు సీఎం చంద్రబాబు, ఇటు మంత్రి లోకేశ్ సరికొత్త ఆలోచన చేశారని తెలుస్తోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అయినా పూర్తిగా కొన్ని గంటలు వ్యక్తిగతంగా, మరికొంత సమయం వారి కుటుంబ సభ్యులతోనూ కలిసినట్లు ఉండటంతో పాటు.. వారి నియోజకవర్గాల్లో సమస్యలు, పార్టీ పరిస్థితి, ప్రజల అభిప్రాయాలను లోతుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట.ఈ అసెంబ్లీ సెషన్ పూర్తయ్యేలోపు డిన్నర్ విత్ లోకేశ్ కార్యక్రమం వైరల్‌గా మారే ఛాన్స్ ఉంది. అలా అని లోకేశ్ ప్రత్యేకత ఈ ఒక్క కార్యక్రమానికే పరిమితం కాదని..మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి "ఎక్స్" వేదికగా తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపైనా వెంటనే స్పందిస్తున్నారని గుర్తు చేస్తున్నారు.ఎక్స్‌లో తన దృష్టికి వచ్చిన సమస్యను..తన ఆఫీస్ టీమ్‌కు అసైన్ చేస్తున్నారు.. వారు ఫాలో అప్ చేసి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని, సమస్యను సాల్వ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు డిన్నర్ మీట్‌తో నేరుగా సమావేశం అయి..గ్రూప్‌వార్.. కమ్యూనికేషన్ గ్యాప్‌కు చెక్ పెట్టి..అక్కడక్కడ ఏమైనా అసంతృప్తులు, అలకలు ఉన్నా అంతా సెట్‌రైట్ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు



# దోమలపై హైటెక్ యుద్ధం

**కర్నూలు :** ప్రజారోగ్యానికి పెను సవాల్ విసురుతున్న దోమలపై హైటెక్ యుద్ధానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. దోమల నియంత్రణ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలు ఉపయోగించనుంది. ఏఐ ఆధారంగా పనిచేసే స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ ద్వారా దోమలను కట్టడి చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా తిరుపతిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని పరిశీలించనున్నారు. అక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా మరిన్ని నగరాలకు విస్తరించాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది. తిరుపతిలో ప్రైవేట్ సంస్థకు ఈ పనులు అప్పగించనున్నారు.దోమలు.. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా.. ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్య. ప్రజారోగ్యానికి ప్రధాన సవాలు విసురుతున్నవి దోమలే.. ఈ నేపథ్యంలో దోమలపై హైటెక్ యుద్ధానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. టెక్నాలజీ సాయంతో దోమలకు చెక్ పెట్టాలని భావిస్తోంది. అందులో భాగంగా కృత్తిమ మేధ ఆధారంగా పనిచేసే స్మార్ట్ దోమల నిఘా వ్యవస్థ (స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్) అందుబాటులోకి తెస్తోంది ఏపీ ప్రభుత్వం. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో తొలుత ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నారు. ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలకు ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ విస్తరించే ఆలోచనలు చేస్తున్నారు.స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్‌లో భాగంగా తొలుత ముందుగా నిర్ణయించిన కొన్ని ప్రాంతాలలో ఐవోటీ పరికరాలు ఏర్పాటు చేస్తారు. ఈ పరికరాలు ప్రత్యేకమైన వాసన కలిగి ఉంటాయి. ఫిరమోన్ సాయంతో ఈ ప్రత్యేక వాసన వచ్చేలా అధికారులు వీటిని రూపొందించారు. దీంతో దోమలను ఇవి సులువుగా ఆకర్షిస్తాయి. దీని ద్వారా ఆ ప్రాంతంలో దోమల సాంద్రత ఎలా ఉంది.. అవి ఏ జాతి దోమలు, వాటి లింగం ఏంటనే వివరాలను ఈ ఐవోటీ పరికరాలు గుర్తిస్తాయి. ఈ సమాచారాన్ని వెంటనే సెంట్రల్ డ్యాష్ బోర్డుకు పంపిస్తుంది. ఈ డ్యాష్ బోర్డు.. ఏఐ సాయంతో ఈ వివరాలను విశ్లేషించి.. ఆ ప్రాంతంలో దోమల తీవ్రత ఎలా ఉందనే దానిపై అధికారులను అప్రమత్తం చేస్తుంది. ఆ తర్వాత దోమల నియంత్రణ కోసం డ్రోన్ల సాయంతో మందులను పిచికారీ చేసేలా ప్రణాళికలు రచించారు.మరోపతి తిరుపతిలో దోమలు అధికంగా ఉండే 250 హాట్‌స్పాట్లు గుర్తించారు. వీటిలోని కొన్ని ప్రాంతాలలో జాప్ ట్రాపులు, ఐవోటీ సెన్సార్లు ఏర్పాటు చేయనున్నారు. 20 లక్షలతో నాలుగుచోట్ల ఈ పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే తిరుపతిలో ఈ పనులను ఓ ప్రైవేట్ సంస్థకు అప్పగించనున్నారు. ఈ నాలుగుచోట్ల వచ్చే ఫలితాల ఆధారంగా తిరుపతి మొత్తం ఈ సేవలు విస్తరించే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్‌ను తిరుపతితో పాటుగా విశాఖ, విజయవాడ, కర్నూలు, కాకినాడ, నెల్లూరు, రాజమండ్రి ప్రాంతాల్లో అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

## విశాఖకు చేరిన 65 దేశాల నౌక దళాలు

**విశాఖపట్నం:** ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) వేడుకకు విశాఖ వేదిక అయింది. సాహస విన్యాసాలకు, స్నేహపూర్వక దేశాల మధ్య పరస్పర సహకారానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలకు విశాఖ సాగర తీరం ముస్తాబైంది. నేవీ ప్రతినిధులు, నౌకలు, సబ్ మేరియన్లు, ఎయిర్ క్రాఫ్ట్ లు ఒక్కచోట చేరి నిర్వహించే సమీక్షను ఐఎఫ్ఆర్ అంటారు. స్వతంత్ర భారతదేశంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ ఒక పెద్ద ఈవెంట్ ఇది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మంగళవారం విశాఖపట్నం చేరుకున్నారు. రాష్ట్రపతికి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు. మనదేశంలో మొదటి ఐఎఫ్ఆర్ 2001లో ముంబైలో నిర్వహించారు. రెండవది 2016లో విశాఖలో జరిగింది. 2026లో మూడవ ఐఎఫ్ఆర్ ను కూడా విశాఖపట్నంలో నిర్వహిస్తూ మన దేశం ఆతిథ్యమిస్తోంది. ఈనెల 15 నుండి 26 వరకు భారత్ దేశంలో అతి పెద్ద ఇఫర్ మరియు మిలన్ సంయుక్త సమీక్ష, విన్యాసాలు జరగనుంది. 18న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యుద్ధనౌకల సమీక్ష చేయనున్నారు. మంగళవారం మీడియాతో ముందస్తు సమీక్షా నిర్వహించడం జరిగింది.నౌకల పెరేడ్ ను పరిశీలిస్తారు. 71 నౌకలు ఆరు వరసల్లో బారులు తీరుతాయి. ఇందులో 19 విదేశీ నౌకలు, 45 భారత నౌకా దళం, కోస్ట్ గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు ఉంటాయి. 65 దేశాల నుండి నౌక దళాలు పాల్గొంటున్నాయి. 2026 లో ఏకంగా మిలాన్ తో పాటు అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష (ఐఎఫ్ఆర్), భారత సముద్ర నౌకాదళ చర్చా గోష్టి కూడా జరుగుతోంది. ఇందులో 65 దేశాలు పాల్గొనడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. నావికా బలాన్ని చాటేలా మిలాన్. దేశ నావికా బలాన్ని చాటేలా మిత్ర దేశాలతో బంధం పెంచేలా మిలాన్ నిలుస్తోంది. ఈసారి భారతదేశం మిలాన్--2026 కు అధ్యక్షత వహిస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖ బీచ్ రోడ్ లో సిటీ పెరేడ్ జరగనుంది. తొలిసారిగా 1995లో అండమాన్ నికోబార్ రాజధాని పోర్టు బ్లెయిర్ లో కేవలం నాలుగు దేశాలతో " . నాడు 'లుక్ ఈస్ట్ పాలసీ' ప్రారంభమైంది. ఇండోనేషియా, సింగపూర్, శ్రీలంక, థాయిలాండ్ దేశాలు భారత ఆధ్వర్యంలో సంయుక్త విన్యాసాలు చేపట్టాయి. తర్వాత 2022లో విశాఖ తీరాన జరిగిన'మిలాన్' లో మొత్తం 39 దేశాలు పాల్గొన్నాయి. 2024లో అతిపెద్ద ఎడిషన్ గా 51 దేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ విన్యాసాల్లో భారత్ ప్రతిష్టాత్మకమైన యుద్ధ విమాన వాహక నౌకలైన ఐఎన్ఎస్ విక్రాంత్, ఐ ఎన్ ఎస్ విక్రమాదిత్యలు పాల్గొనడం విశేషం. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితర ప్రముఖులు పాల్గొనున్నారు. అలాగే భారత నావికాదళం నిర్వహణలో జరిగే ఈ ఈవెంట్ కు ప్రపంచ నలుమూలల నుంచి నావికులు హాజరవుతున్నారు.

## పాఠశాలల్లో రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాలు

-మొదటిపేజీ తరువాయి

ఏర్పడింది. అంతేకాకుండా పాఠశాల విద్యాభివద్ధిలో వన్ క్లాస్ – వన్ టీచర్ విధానం చాలా కీలకమైంది. గతంలో 3శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ – వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33శాతానికి పెంచాం. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అంది, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్ లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించాం. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చాం. ఏపీలో 5స్టార్ రేటింగ్ ఉన్నవి లేవు. 40శాతం 1,2లో స్టార్ లో ఉన్నాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నది ప్రజాప్రభుత్వ లక్ష్యం. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత మాపై ఉంది. ఎక్కడ క్లాస్ రూమ్స్ అవసరం ఉందో, అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించాం. ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయి. బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ. వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుంది. 2014--19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. సభకు హాజరుకాని వైసీపీ సభ్యుల గురించి మాట్లాడుతూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత విధులను సక్రమంగా నిర్వహించని ఎమ్మెల్యేలను ప్రజలు రీకాల్ చేయాలని అన్నారు. సభకు రాకుండా జీతభత్యాలు తీసుకోవడం సరికాదని చెప్పారు. విధులకు హాజరుకాని ఉద్యోగులకు జీతం కట్ చేస్తారని... ఆ నిబంధన ఎమ్మెల్యేలకు ఎందుకు వర్తించదని ప్రశ్నించారు. చాలా దేశాల్లో రీకాల్ విధానం ఉందని... మనది ప్రజాస్వామ్య దేశం కావడంతో ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తోందని స్పీకర్ తెలిపారు. సభ్యులు అసెంబ్లీకి రావడమే కాదు... సభలో ఎన్ని గంటలు, నిమిషాలు కూర్చున్నారో కూడా ఈ వ్యవస్థ ద్వారా నమోదవుతోందని తెలిపారు

## నిందితుడిని వదిలిపెట్టేది లేదు

-మొదటిపేజీ తరువాయి

రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లా ఎస్పీ, సబ్ కలెక్టర్ ఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

హోం మంత్రి వంగలపూడి అనిత కూడా బాలిక కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, బెయిల్ రాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పెద్దల భరోసాతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించి, బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించేందుకు అంగీకరించారు.

## డిజిటల్ అటెండెన్స్ శాసనమండలిలో ఎందుకు లేదు?: బొత్స సత్యనారాయణ

శాసనసభలో డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ వ్యవస్థను శాసనమండలిలో ఎందుకు అమలు చేయడం లేదని వైసీపీ సభ్యుడు బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. మండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ... ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో పందికొవ్వు, జంతువుల కొవ్వు కలిపారని ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవాలు తేలాలని సుప్రీంకోర్టు సిట్ నియమించిందని చెప్పారు. దర్యాప్తులో కొన్ని ఆశ్చర్యకర విషయాలు, ప్రజలు జీర్ణించుకోలేని నిజాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. టాయిలెట్లలో వాడే కెమికల్స్ లడ్డూలో కలిపారని సీఎం మాట్లాడటం దురదృష్టకరమని, చంద్రబాబు అధికార దాహంతో ఏ స్థాయికైనా వెళతారని బొత్స విమర్శించారు. చంద్రబాబు దోపిడీపై ఎంతవరకైనా పోరాడతామని స్పష్టం చేశారు.

## 3 రకాల మెంబర్ షిప్‌తో జనసేన

**విజయవాడ :** జనసేన పార్టీ తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కార్యకర్తల భాగస్వామ్యాన్ని క్రమబద్ధీకరించేందుకు సరికొత్త సభ్యత్వ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో పార్టీలో మూడు రకాల సభ్యత్వ వర్గాలను నిర్ణయించింది. జనసేన పార్టీ తన శ్రేణులను మూడు విభాగాలుగా విభజించింది. మొదటి వారిని ఉద్యమి గా పిలుస్తారు. వీరు పార్టీపై నమ్మకం, అభిమానంతో ప్రాథమిక సభ్యత్వం తీసుకున్న వారు. రెండవ కేటగిరీకి చెందిన వారిని సాధక్ అని పిలుస్తారు. వీరు కేవలం సభ్యులుగానే కాకుండా, పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేస్తూ, పార్టీ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే క్రియాశీలక పాత్ర పోషిస్తారు. ఇక మూడవ కేటగిరీలోకి ప్రధాతలు వస్తారు. వీరు పార్టీకి వివిధ రూపాల్లో ఆర్థికంగా లేదా మేధోపరంగా అండగా నిలుస్తూ, నాయకత్వ బాధ్యతలు చేపట్టి పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు.సభ్యత్వ నమోదు ప్రక్రియను పారదర్శకంగా మరియు సులభంగా నిర్వహించేందుకు జనసేన పార్టీ డిజిటల్ పద్ధతులను అవలంబిస్తోంది. ప్రతి సభ్యుని వివరాలను ఆన్‌లైన్ డేటాబేస్‌లో నిక్షిప్తం చేయడం ద్వారా, భవిష్యత్తులో వారికి ఇన్సూరెన్స్ వంటి ప్రయోజనాలను అందించాలని పార్టీ భావిస్తోంది.

# అక్షర యోధుడు మహమ్మద్ ముజాహిద్‌కు సత్కారం



**ఖమ్మం, ఫిబ్రవరి 17 :(సమయం న్యూస్ ) :** నేటి డిజిటల్ యుగంలో లోతైన విశ్లేషణలు కరువవుతున్న వేళ, రెండు దశాబ్దాలుగా అక్షరమే ఆయుధంగా సాగుతున్న నిశ్శబ్ద కృషికి తగిన గుర్తింపు లభించింది. ప్రముఖ జర్నలిస్ట్ , తెలుగు అనువాదకులు మహమ్మద్ ము జాహిద్ ,గత 20 ఏళ్లుగా రచనల ద్వారా సామాజిక, ఆధ్యాత్మిక అవగాహనను పెంపొందించడంలో చేస్తున్న కృషికి గాను తాజాగా ప్రతిష్టాత్మకమైన 'ది కల్చరల్ బ్రిడ్జ్ అవార్డు' తో సత్కరించబడ్డారు. హైదరాబాద్‌లోని గన్ ఫౌండ్రీలో గల మీడియా ప్లస్ ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుక కేవలం ఒక పురస్కార ప్రదానోత్సవంగానే కాకుండా, భాషా సమన్వయానికి వేదికగా నిలిచింది. మాజీ డీజీపీసయ్యద్ అన్వరుల్ హుదా ,ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ ముహమ్మద్ కుతుబుద్దీన్ అబుజాచేతుల మీదుగా ముజాహిద్ఈ గౌరవాన్ని అందుకున్నారు. ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ కుతుబుద్దీన్ గారు రచించిన 'ఇన్సానీ నఫ్సియాత్ కీ గిర్హైన్' పుస్తకావిష్కరణ వేదికపై ఈ సత్కార కార్యక్రమం జరిగింది. 'గవా' ఉర్దూ వారపత్రిక ఎడిటర్ డాక్టర్ ఫాజిల్ హుస్సేన్ పర్వేజ్‌నేతృత్వంలో మీడియా ప్లస్ బృందం ఈ వేడుకను నిర్వహించింది. నగరంలోని మేధావులు, ప్రముఖులు హాజరైన ఈ సభలో సాంస్కృతిక సంభాషణల ప్రాముఖ్యతను అతిథులు కొనియాడారు. గత రెండు దశాబ్దాలుగా ఉర్దూ, తెలుగు భాషా సమాజాల మధ్య ముజాహిద్క బలమైన వారధిగా నిలిచారు. సంక్లిష్టమైన ఆధ్యాత్మిక , సామాజిక అంశాలను సామాన్యులకు అర్థమయ్యేలా తెలుగులోకి అనువాదం చేస్తూ, ఆయన విశేష కృషి చేస్తున్నారు. పలు ప్రతిష్టాత్మక పత్రికల్లో ఆయన రాసిన వ్యాసాలు నిరంతరం సామాజిక సంస్కరణను, మత సామరస్యాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగా రాసే అక్షరానికి సమాజాన్ని మార్చే శక్తి ఉంటుందని ముజాహిద్ కుదక్కిన ఈ గుర్తింపు మరోసారి నిరూపించింది. హైదరాబాద్ నగరం గ్లోబల్ హబ్‌గా ఎదుగుతున్న తరుణంలో, ముజాహిద్ వంటి వ్యక్తుల గొంతుకలు ఇక్కడి గంగా–జమునా తెహజీబ్ (సాంస్కృతిక వారసత్వాన్ని) సజీవంగా ఉంచుతున్నాయి.... అని చెప్ప వచ్చు.

# ఖైరతాబాద్ లో వేడెక్కుతున్న రాజకీయాలు

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 17 (సమయం న్యూస్ )** రాజధాని నగరం ఈ కొత్త సంవత్సరలో వివిధ రాజకీయ పార్టీ లలో గత నాలుగు రోజుల నుండి జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీ లలో ఎన్నికల్లో పోటీ చేసిన దృశ్య రాబోయే ఎన్నికల్లో ఎవరికి వారు సన్నద్ధం అవుతున్నారు. తమ తమ ఓటు బ్యాంకును కాపాడు కోవడం కోసం సకలప్రయత్నాలు చేస్తున్నారు. ఎలాగైన గెలవాలని రాజకీయ పార్టీలు ఇప్పటి నుండే బేరీజు వేసుకుశీటున్నాయి. ఖైరతాబాద్ నియోజకవర్గం లో ఇలాశీ టీ పరిస్థితి నెలకొన్నది. భవిష్యత్తులో పరిస్థితి ఎలా ఉంటుందో వేచి చూ డాల్సిన అవసరం ఎతైనా ఉంది.

# కలెక్టరేట్ లో మదర్ ఫీడింగ్ రూమ్ ప్రారంభించిన వరంగల్ RJD ఝాన్సీ లక్ష్మి బాయి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐడీఓసీ సమీకృత జిల్లా కార్యాలయముల సముదా యము నందు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మదర్ ఫీడింగ్ రూమ్ ( బాలింత పాలు ఇచ్చే ప్రదేశం) ని రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీ బాయ్ ప్రారంభించడం జరిగింది . ఏర్పాటు చేసిన హబ్ సిబ్బంది ని అభినందించారు . వారు మాట్లాడుతూ కలెక్టరేట్ కి వివిధ పనుల నిమిత్తం చంటి పిల్లలతో వచ్చే తల్లులు తమ పిల్లలకు పాలు పట్టించాలంటే ఇబ్బంది గా ఉంటుందని అందరి ముందు పిల్లలకు పాలు ఇవ్వలేరని వారు సంశయిస్తుంటారని , వీటిని ఏర్పాటు చేయటం వలన వారు నిస్సంకోచంగా ఉ పయోగించుకోగలుగుతారని అన్నారు . ఇలాంటి కేంద్రాలను బస్ స్టాండ్ మరియు రైల్వే స్టేషన్ లో కూడా ఏర్పాటు చేయ వలసినది గా సూచించారు .ఈ కార్యక్రమంలో ఇంకా వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం వంటి అంశాలపై తల్లులకు ఎక్కువగా అవగాహన కల్పించాలని, జననం తర్వాత తొలి ఆరు నెలలు శిశువుకు కేవలం తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్థాయి లో తల్లులకు వివరించాలని ఈ సందర్భంగా సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి లెనీనా వారి సిబంది హసీనా , భార్గవి , ఐసిడిఎస్ సీ డీ పి ఓ లు ప్రసన్న లక్ష్మి , పద్మ శ్రీ , తార , సలోమి , అరుణ , జయలక్ష్మి , జ్యోతి , చైతన్య మరియు సూపర్వైజర్స్, ఐఎజుఔ కోఆర్డినేటర్ సంతోష రూప మరియు సిబ్బంది ,సఖి రాజమణి , సునీత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి.

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

● పాఠశాల అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ఫిబ్రవరి 17( సమయం న్యూస్) :** ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. లిమంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన కొరకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వర్షా కాలం లోపు గ్రౌండ్ లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. 40 లక్షలతో డ్యూయల్ డెస్క్ కొనుగోలు చేశామని, వీటిని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సంబంధిత కెజిబీవీ, ఆదర్శ పాఠశాలలకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ లో కిచెన్ ఆధునికరణ కోసం 20 లక్షల మంజూరు చేశామని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి ఆధారంగా బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సింగరేణి ప్రభుత్వ గ్రామాలలోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, డి సి హెచ్ ఓ శ్రీధర్, సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్త పిఎం షేక్, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ మైదానం కూడలి లో తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి 72వ పుట్టినరోజు సంబరాలు కేక్ కట్ చేసి నిర్వహించిన వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నరేందర్. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ వినోద్. వేడుకలో పాల్గొన్న తూర్పు బిఆర్ఎస్ కార్యకర్తలు..

# సుందర్ బన్ అడవుల్లో 10 వేల మొక్కలకు ప్రాణం

## కేసీఆర్ జన్మదినాన పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం

**హైదరాబాద్ ఫిబ్రవరి17( సమయం న్యూస్,).:** కేసీఆర్... కేవలం తెలంగాణ సాధించిన ఉద్యమకారుడిగానో ... తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగానో మాత్రమే గుర్తుంచుకుంటే సరిపోయే వ్యక్తిత్వం కాదు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోనూ జాతీయ స్థాయిలో సమున్నతంగా నిలిపిన అభినవ శిల్పి. పారిశ్రామికంగా... సామాజికంగా రాష్ట్రాన్ని ముందుకు నడపడమే కాకుండా పర్యావరణపరంగా తెలంగాణ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండాలని భావించి అధికారంలో ఉన్నపుడు అవిశ్రాంతంగా శ్రమించిన హరిత కార్మికుడు. రాష్ట్రంలో కోట్లాది మొక్కలు నాటినుంచి హరిత తెలంగాణ అనే ట్యాగ్ లైన్ సాధించిన ప్రకృతి ఆరాధకుడు అయన. పంచాయతీల్లో సైతం పార్కులు నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వడమే కాకున్నా రాష్ట్రంలో మొక్కల సంఖ్యను అమాంతం పెంచి తెలంగాణ రాష్ట్రం ఎక్కడ ఉందీ అంటే అదిగో ఆ పచ్చని మొక్కలు.. చెట్ల మాటున చల్లగా వర్ధిల్లుతోంది అని యావత్ దేశం చెప్పుకునేలా చేసారు. ఇక ఇదే క్రమంలో ఫిబ్రవరి 17న కేసీఆర్ జన్మ దినం సందర్భంగా కూడా మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టి అందరిలోనూ పర్యావరణంపై మక్కువ కలిగేలా చేస్తున్నారు. ఈసారి గంగా బ్రహ్మపుత్ర మేఘ్నా నదుల పరీవాహకంలో ఉన్న సుందర్ బన్ డెల్టా ప్రాంతంలో కేసీఆర్ జన్మ దినం సందర్భంగా పదివేల మ్యాన్గ్రోవ్ మొక్కలు నాటేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ నాయకత్వంలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కేసీఆర్ పాలనలో పర్యావరణ పరిరక్షణ అనేది ప్రభుత్వ ప్రధాన విధుల్లో ఒకటిగా మారింది. రాష్ట్రంలో కోట్లాది కొత్తమొక్కలు మొలకెత్తి అవిప్పుడు చెట్లు.. వృక్షాలుగా మాయారాయి. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఖజ= కేవలం విధానాలనే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి తత్వాన్నే రూపకల్పన చేసే బాధ్యతను వహించారు. ఆయన నాయకత్వంలో హరిత హారం దీర్ఘకాలిక పర్యావరణ సవరణగా రూపుదిద్దుకుంది---కొత్త రాష్ట్ర పునాదులు పర్యావరణపరంగా సురక్షితంగా ఉండాలన్న స్పష్టమైన సంకల్పంతో అడవుల విస్తీర్ణం పెంచడం, భూగర్భజలాలను పునరుద్ధరించడం, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడం, వాతావరణ సహనశక్తిని తెలంగాణ అభివృద్ధి పథంలో భాగం చేయడం వంటి లక్ష్యాలతో ముందుకు సాగారు. తెలంగాణ నుంచి దేశమంతటికి పాకిన హరిత ఉద్యమం. హరిత హారం గొప్పతనం తెలంగాణలో వచ్చిన ఫలితాలతోనే కాదు, రాష్ట్ర సరిహద్దులను దాటి ప్రేరణనివ్వడంలో ఉంది. సంతోష్ కుమార్ ఆలోచనల్లోంచి జన్మించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అనే ఉద్యమం. దేశంలోనే ఈ అంశంలో గొప్ప ముందడుగు వేసింది. 2018లో మొదలైన ఈ పర్యావరణ ఉద్యమం కోట్లాది విత్తనాలను అడవుల్లో నాటింది. యువత.. విద్యార్థులతో మమేకమై కోట్ల మొక్కలకు ప్రాణం పోసింది. ఈ ఉద్యమంలో యువత, ప్రజాప్రతినిధులు, ప్రయివేటు సంస్థలు, కార్పొరేట్లు, పౌర సమాజాన్ని సైతం భాగస్వాములను చేసి ఈ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసారు. ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ఈ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా 195 మిలియన్ మొక్కలు నాటడంతోబాటు 20,000కు పైగా జలవనరులకు పునరుజ్జీవం కలిగించడం గొప్ప మేలిమలుపు అయింది.

ఇక ఇప్పుడు కేసీఆర్ జన్మదినం సందర్భంగా గంగా--బ్రహ్మపుత్ర--మేఘ్నా డెల్టాలో సుమారు 10,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న సుందర్బన్ అడవుల్లో పదివేల మొక్కలు నాటే ప్రక్రియ చేపట్టడం జరిగింది. ఈ మడ అడవులు తీరానికి గొప్ప రక్షణ కలిగిస్తూ గ్రీన్ ఆర్మ్ పాత్రను పోషిస్తున్నాయి. తుఫాన్ల నుంచి తీరాన్ని కాపాడడం.. అలల తీవ్రతను అడ్డుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడంలో ఈ మడ అడవుల పాత్ర ఎనలేనిది.

కానీ వరుస తుపానును, నేలలోకి ఉప్పునీరు ఇంకిపోయి నెల స్వభావాన్ని ప్రభావితం చేయడం.. అస్థిరమైన వర్షపాతం, ఐలా, అంఫాన్, యాస్, సిత్రాంగ్ వంటి తుఫాన్లు ఈ ప్రాంతాన్ని తీవ్ర ఒత్తిడికి గురిచేశాయి. దీంతో మడ అడవుల మనుగడకు విఘాతం కలుగుతోంది. దీంతో ఈ అడవులకు మరింత శక్తిని కూడగట్టే ప్రక్రియకు కేసీఆర్ జన్మదినం ఒక ప్రత్యేక వేదికగా మారుతోంది.

తెలంగాణ వ్యవస్థాపకుడికి హరిత నివాళి...ఫిబ్రవరి 17న, ఖజ= 72వ పుట్టినరోజు సందర్భంగా, సుందర్బన్‌లలో మడ అడవుల్లో 10,000 మొక్కలు నాటడం జరిగింది. యువత విద్యార్థులు.. స్థానికుల సహకారంతో ఈ మొక్కలను సుందర్బన్ అడవుల్లో నాటి పర్యావరణాన్ని కాపాడే ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కృతనిశ్చయంతో ఉన్నామన్న నినాదాన్ని దేశవ్యాప్తం చేస్తున్నాం. ఈ అడవులు తీరాన్ని కాపాడే విషయంలో ఎంత కీలకపాత్ర పోషిస్తున్నాయన్నది మనతోబాటు ముందుతరాలకు సైతం చేరవేయడం ఈ ఉద్యమ ఉద్దేశ్యం.. పర్యావరణ ప్రేమికులందరినీ ఒక చోట చేర్చి ఈ ప్రక్రియను ఘనంగా చేపట్టి కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తిని దెస వ్యాప్తం చేయడం మా లక్ష్యం

# గ్రూప్-1 ట్రైనీ అధికారుల బృందం శిక్షణ నిమిత్తం మహబూబ్ నగర్ సందర్శన

**మహబూబ్ నగర్ గెబ్రవరి17( సమయం న్యూస్). :** ఎం.సి.హెచ్ ఆర్. డి లో శిక్షణ పొందుతున్న60 మంది గ్రూప్--1 ట్రైనీ అధికారులు బృందం రెండు రోజుల ( ఫిబ్రవరి 17, 18) క్షేత్ర స్థాయి పర్యటనా శిక్షణ నిమిత్తం మంగళ వారం మహబూబ్ నగర్ కు చేరుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా గ్రామాల ను సందర్శించి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను,గ్రామాల ప్రగతిని తెలుసుకోనున్నారు. తొలుత గ్రూప్ 1 అధికారుల శిక్షణా బృందం కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ట్రైనీ అధికారులను స్వాగతిస్తూ వారిని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఅనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, భౌగోళిక, జనాభా వివరాలను వారికి వివరించారు. వలస కూలీలకు ప్రసిద్ధి చెందిన మహబూబ్ నగర్ జిల్లా గత కొన్నేళ్లలో సాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, పరిశ్రమల రంగాల్లో మంచి అభివృద్ధి సాధించిందనని అన్నారు.

మహబూబ్ నగర్ జిల్లా గత కొంత కాలంగా విద్యా , వైద్య రంగాల్లో అతి వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, న్యాయశాఖలతో పాటు ఇతర కోర్సులు అందుబాటులో ఉ న్నాయని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో ఐఐఐటి ఏర్పడిందని, దీనికి ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఐఐఐటి విద్యా సంస్థ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. దీనితోపాటు జిల్లాలో అనేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరుగుతు న్నాయని, ఇది మంచి సంకేతమని అన్నారుజిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఒక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాయి, దీనితోపాటు త్వరలో ఒక 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా ప్రజలకు అత్యుత్తమ ఆధునిక వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో రానుందనిన్నారు. శాంతి భద్రతల పరంగా చూసుకుంటే జిల్లా లో ప్రజలు మతసామరస్యంతో ప్రశాంతంగా ఉ ంటారని తెలిపారు. పోలీస్ వ్యవస్త కట్టుదిట్టంగా శాంతిభద్రతలను కాపాడేందుకు అనునిత్యం సిద్ధంగా ఉ ందని అన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ అధికారులకు కలెక్టర్ సూచనలు సలహాలు ఇచ్చారు.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రజల సేవ కొరకై ఉన్నదని అన్నారు. "మీరు ప్రజల సేవకులుగా భావించాలి, అధికారులుగా కాదు" అని సూచించారు. సమాజంలోని పేదలు , బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. శిక్షణ సమయంలో కొత్త విషయాలు నేర్చుకుంటూ సమాజం పట్ల పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ట్రైనీ అధికారులు గ్రామాల సందర్శన శిక్షణ కార్యక్రమంలో భాగంగా గండీడ్, నవాబ్ పేట్, చిన్న చింత కుంట, అడ్డాకల్,కౌకుంట్ల మండలాల్లోని కొన్ని గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి జీవన స్థితిగతులను, వారికి అందుతున్న ప్రభుత్వ సేవల గురించి తెలుసుకుంటారు అధికారలు తెలిపారు. 60 మంది ట్రైనీ అధికారుల్లో, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు, ట్రైనీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారులు, ట్రైనీ కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, ట్రైనీ మున్సిపల్ కమిషనర్లు, ట్రైనీ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండ్ లు, ట్రైనీ జైలర్లు , తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, డీఆర్డీఏ నరసింహులు, జిల్లా సంక్షేమ అధికారి జరీనా తదితర అధికారులు పాల్గొన్నారు.



# కొడంగల్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

● పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

**కొడంగల్ మున్సిపల్, ఫిబ్రవరి,17(సమయం న్యూస్) :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట చంద్రశేఖర రావు(కేసీఆర్) జన్మదిన సందర్భంగా కోడంగల్ లో పట్టణ కేంద్రంలోని అడ్వకేట్ మధుసూదన్ రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోడంగల్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కొడంగల్ మున్సిపల్ రెండో వాడ్ కౌన్సిలర్ ఆర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్, మాజీ కౌన్సిలర్ వెంకటరెడ్డి,మంగలి శేఖర్,మాఫీ వెంకటయ్య, మోహన్ ,దౌల్తాబాద్ జెడ్పిటిసి కోట్ల మహిపాల్ ముదిరాజు, నర్మదా కిష్టప్ప,సముద్రమ్మ,డాక్టర్ నవాజ్, హస్నాబాద్ శివరాజ్, పాత కోడంగల్ రమేష్, గుండ్లకుంట బాలరాజ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీస్ క్రీడల్లోనే తొలి గోల్డ్ మెడల్ తో బోణి కొట్టిన వరంగల్ కమిషనరేట్



**హన్మకొండ ఫిబ్రవరి17( సమయం న్యూస్) :** నేటి నుండి ప్రారంభంగానున్న నాలుగోవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ డ్యూటీ మీట్ లో వరంగల్ కమిషనరేట్ పోలీసులు బంగారు పతకంతో బోణి కొట్టారు. ఈ క్రీడల్లో మొదటగా నిర్వహించిన పది కిలోమీటర్ల పరుగు పందెంలో వరంగల్ రిజర్వ్ విభాగానికి చెందిన గూగులోత్ మౌనిక 10 కిలో మీటర్ల పరుగులో గోల్డ్ మెడల్ సాధించడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పతకాల ఖాతా ప్రారంభించింది. ఈ మెడల్ సాధించిన మౌనికను పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందనలు తెలిపారు





# ఆసుపత్రిలో అందే వివిధ వైద్య చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలి

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

● జిల్లా ఆసుపత్రి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ఫిబ్రవరి-17( సమయం న్యూస్) :** ఆసుపత్రిలో అందే వివిధ వైద్య చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 24 లక్షల రూపాయలతో కంటి శస్త్ర చికిత్స విభాగంలో నూతనంగా కొనుగోలు చేసిన ఫాకో యంత్రం పని తీరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కంటి శస్త్ర చికిత్స లను అత్యాధునిక పద్ధతుల్లో విజయవంతంగా చేసేందుకు వినియోగించే ఈ ఫాకో యంత్రం పెద్దపెల్లి జిల్లాలోలోనే ప్రథమంగా ప్రభుత్వ ఆసుపత్రిలోఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైన ప్రజలు దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, కంటి శస్త్ర చికిత్స నిపుణులు డా సబిహా సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో లభించుచున్నయూరాలజీ సేవలు, లాప్రోస్కోపిక్ సర్జరీ సేవలు , హిస్టెరెక్టమీ, డెలివరీలు, స్కానింగ్ మరియు టిఫా స్కానింగ్ , రూట్ కెనాల్ చికిత్స సేవలు, నవ జాతి శిశు కేంద్రం సేవలు, ఆర్థో సర్జరీ సేవలు , ఆర్థ్రోస్కోపిక్ సర్జరీ సేవలు, 2డ ఎకో సేవలు, డయాలసిస్ సేవలు, కంటి సంబంధిత ఫాకో సర్జరీ సేవలు, టి హబ్ సేవలు పూర్తి స్థాయిలో ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు

## నూతన మున్సిపల్ చెర్మెన్ నందారం ప్రశాంత్ ను సన్మానించిన కొడంగల్ (టి ఎన్ జి ఓ)యూనియన్



**కొడంగల్ మున్సిపల్, ఫిబ్రవరి,17(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన నందారం ప్రశాంత్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కొడంగల్ టిఎన్ జిఓ యూనియన్ అధ్యక్షులు కొండయ్య,హన్మంత్ రెడ్డి,శివలింగప్ప, డేవిడ్, కృష్ణ హరీష్,జగదీష్,సుభాష్ ,మల్లప్ప

## రాష్ట్ర ఆహార కమిషన్ జిల్లా కు రాక

**కామారెడ్డి ఫిబ్రవరి17( సమయం న్యూస్). :** తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ హైదరాబాద్ సభ్య కార్యదర్శి, చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ఆనంద్, గోవర్ధన్ రెడ్డి, శారద, భారతి, జ్యోతి లు ఈ నెల శుక్రవారం 20.02.2026న కామారెడ్డి జిల్లాను సందర్శించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సందర్భంగా National Food Security Act-2013 కింద అమలవుతున్న పథకాల పై క్షేత్ర పర్యటనలు నిర్వహించి, సంబంధిత పౌర సరఫరాల సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని, సందర్శన , సమీక్ష సమావేశం సజావుగా జరిగేలా సంబంధిత అధికారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఐడిఓసి మీటింగ్ హాల్ లో మధ్యాహ్నం 1:00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

## విద్యతోనే మహిళా సాధికారత,సామాజిక న్యాయం.

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట,ఫిబ్రవరి,17(సమయం న్యూస్) :** విద్యతోనే మహిళా సాధికారత, సామాజిక న్యాయం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాల్ లో జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ- జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి సరోజిని నాయుడు జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు,విద్య మహిళలకు జ్ఞానం, ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తుంది. ఇది లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తూ, సామాజిక వివక్షను, బాల్య వివాహాలను అరికట్టాలి. సరోజినీ నాయుడు మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళా చైతన్యం, సమగ్ర సాధికారత కోసం సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో మహిళలు చురుకైన పాత్ర పోషించి, రాణించాలని పిలుపునివ్వడం జరిగింది. విద్య, సమాన అవకాశాలు, ఆర్థిక స్వాలంబన (ఉపాధి), మరియు రాజకీయ నిర్ణయాధికారంలో భాగస్వామ్యం ద్వారానే మహిళలు నిజమైన అభివృద్ధిని, వ్యక్తిగత స్వేచ్ఛను సాధించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, బాలల సంక్షేమ మండలి చైర్మన్ అశోక్ శ్యామల , డీపీఆరోఓ రషీద్,అధికారి బాల్ రాజ్, సీడీపీఓలు వెంకటమ్మ ,రోజా,పార్వతి , సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు మరియు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు తొర్రూర్ మునిసిపాలిటీని కాంగ్రెస్ అక్రమంగా కైవసం చేసుకుంది

**తొర్రూరు ఫిబ్రవరి17( సమయం న్యూస్)--** తొర్రూర్ పట్టణ ప్రజల తీర్పునకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అక్రమ పద్ధతుల్లో మునిసిపాలిటీని కైవసం చేసుకోవడం తీవ్ర బాధాకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.ఎన్నికల సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో కలిసి గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ ను గెలిపించారన్నారు.మునిసిపాలిటీలో 9 మంది కౌన్సిలర్స్ గెలిపించినా కూడా పట్టణ ప్రజల అభీష్టాన్ని,తీర్పును అధికార పార్టీ నాయకులు ఏ మాత్రం ఖాతరు చేయకుండా,గౌరవించకుండా కుట్రలు,కుతంత్రాలతో కౌన్సిల్ ను కైవసం చేసుకోవడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి దయాకర్ రావు,లోకసభ మాజీ సభ్యురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలతో కలిసి మంగళవారం తొర్రూరులోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.సరిపడు సంఖ్యాబలం లేకున్నా కూడా తొర్రూర్ మునిసిపల్ కౌన్సిల్ ను ఎలాగైనా దక్కించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పన్ని సోమవారం పోలీసులతో యుద్ధ వాతావరణం సృష్టించి ఎన్నికను వాయిదా వేయించారని రవిచంద్ర మండిపడ్డారు.లోకసభ సభ్యురాలు కడియం కావ్య గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ లో ఎక్స్ అఫీషియో మెంబర్ గా కొనసాగుతూ నిబంధనలకు తిలోదకాలిచ్చి తొర్రూరులో తిరిగి నమోదు చేయించుకోవడం శోచనీయమన్నారు.ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన పత్రాలను ఎంపీ రవిచంద్ర మీడియా ప్రతినిధులకు చూపించారు.అన్ని వర్గాల ప్రజలు తమ పక్షానే ఉన్నారని, వాస్తవంగా,నైతికంగా బీఆర్ఎస్ విజయం సాధించిందని, కాంగ్రెస్ అనైతికంగా వ్యవహరించి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.

## అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడ్డ రేషన్ బియ్యం

**ఈ నెల 25న వేలం వేయనున్న జిల్లా పౌర సరఫరా అధికారి బాల్ రాజ్**

**నారాయణపేట, ఫిబ్రవరి,17(సమయం న్యూస్) :** 25.02.2026న రేషన్ బియ్యం వేలం నారాయణపేట జిల్లాలో అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన రేషన్ బియ్యాన్ని ఈ నెల 25న వేలం వేయనున్నట్లు జిల్లా పౌర సరఫరా అధికారి బాల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. (644.67) క్వింటాళ్ల బియ్యాన్ని వేలం వేస్తున్నందున టెండర్ దారులు ఈనెల 18.02.2026 నుంచి 21.02.2026 తేది లోపు రూ. 25,000/- డీడీ చెల్లించి పాల్గొనాలని వారు తెలిపారు.

## అటవి శాఖ ఖమ్మం డివిజన్ అధికారిగా కృష్ణ ప్రసాద్

**ఖమ్మం, ఫిబ్రవరి 17 : ( సమయం న్యూస్ ) :** అటవి శాఖ ఖమ్మం డివిజన్ అధికారిగా సీ హెచ్. కృష్ణ ప్రసాద్ పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మంగళ వారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ కు మొక్కను అందజేశారు.

# మరమ్మతుల పనులను పరిశీలించిన జలమండలి

- యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టిన అధికారులు..
- పనులు సత్వరమే పూర్తి చేయాలని సూచన
- ప్రభావిత ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ఆదేశం



**హైదరాబాద్ ఫిబ్రవరి17( సమయం న్యూస్) :** ఈ తెల్లవారు జామున మణికొండ వద్ద ధ్వంసం అయిన 1200 ఎంఎం డయా పిఎస్ సి గ్రావిటీ మెయిన్ పైప్ లైన్ అత్యవసర మరమ్మతుల పనులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో చర్చించారు. జలమండలి చేపట్టే మరమ్మతులు పైపు లైన్ విస్తరణ పనులు పూర్తయిన వెంటనే.. రోడ్డు మరమ్మతు పనులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరమ్మతుల పనులపై తాజా పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్, ట్రాన్స్‌మిషన్ అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. లీకేజీ వల్ల నీటి సరఫరాలో అంతరాయం కలిగిన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగడకుండా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని సూచించారు. సాధ్యమైనంత తొందరగా పనులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. ఖానాపూర్ నుండి బోజగుట్ట వరకు వెళ్లే 1200 మిమీ డయా గల పిఎస్ సి గ్రావిటీ మెయిన్ పైప్‌లైన్ ఈ రోజు తెల్లవారుజామున 2:40 గంటలకు మణికొండలోని నాగులమ్మ దేవాలయం సమీపంలో పగిలినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే మరింత నీటి వృధా జరగకుండా ఉండేందుకు సింగపూర్ మరియు ఖానాపూర్ నుండి నీటి సరఫరాను ఉదయం 3:00 గంటలకు తక్షణమే నిలిపివేశారు. మరమ్మత్తు పనులను అత్యవసర ప్రాతిపదికన చేపట్టి, ఉదయం 7:00 గంటలకు పునరుద్ధరణ పనులు ప్రారంభించారు. దెబ్బతిన్న పైప్ భాగాన్ని 1150 మి.మీ. వ్యాసం గల ఎమ్ఎస్ బ్యారెల్స్‌ను అమర్చడం ద్వారా మార్పిడి చేస్తున్నారు. ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి.. మరమ్మతులు ఈ రోజు సాయంత్రం 7:00 గంటలలోపు పూర్తయ్యే అవకాశం ఉంది. మరమ్మత్తు పనులు పూర్తయ్యిన అనంతరం నీటి సరఫరాను దశలవారీగా పునరుద్ధరించబడుతుంది.

ప్రభావిత ప్రాంతాలు: గండిపేట్, కొకాపేట్, నార్సింగి, మంచిరేవుల, పుప్పాలగూడ, ఖానాపూర్, మణికొండ, షేక్‌పేట్ రిజర్వాయర్ కమాండ్ పరిధిలోని కొన్ని ప్రాంతాలు..బోజగుట్ట రిజర్వాయర్ కమాండ్ పరిధిలోని ప్రాంతాలు..

## జమాఅతె ఇస్లామ్ హింద్ మహిళా శాఖ ఆధ్వర్యంలో రమజాన్ స్వాగత సభ

**ఖమ్మం , ఫిబ్రవరి 17: ( సమయం న్యూస్ ) :** దివ్యఖుర్‌ఆన్ బోధనలు మానవాళికి ఇహంలోనూ, పరంలోనూ దారిచూపుతాయని, మంచి, చెడుల విచక్షణ చూపే ఈ గ్రంథం రమజాన్ నెలలో అవతరించిందని అందుకుగాను రమజాన్ నెలకు ప్రాముఖ్యం లభించిందని జమాఅతె ఇస్లామీ హింద్ జాతీయ కార్యవర్గ సభ్యురాలు నాసిరా ఖానమ్ సాహిబా అన్నారు. జమాఅతె ఇస్లామీ హింద్ ఖమం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అధ్యక్షతన స్థానిక ఉర్దు ఘర్ షాదీఖానా నందు నిర్వహించిన రాబోయే రమజాన్ నెలను పురష్కరించుకొని రమజాన్ నెల స్వాగత సమావేశంలో ఆమె మాట్లాడుతు దివ్యఖుర్‌ఆన్ సమస్త మానవాళికంతటికి మార్గదర్శక గ్రంథమన్నారు. దైవుని అభీష్టం, మానవుని జీవన విధానం తెలియజేసే పవిత్ర గ్రంథమే దివ్వ ఖుర్‌ఆర్. ఆల్లాహ్ ఆదేశాలు బోధనలు లోకానికి అందించిన అధ్యాత్మిక సారం. ఖుర్‌ఆన్ అంటే పఠించే గ్రంధం. ఈ మాసంలో అధికంగా ఖుర్‌ఆన్ ఏకాగ్రతతో అర్థం చేసుకుంటూ పఠించాలి దైనందిన కార్యక్రమాలకు తక్కువ సమయాన్ని కేటాయిస్తు మిగిలిన కాలమంతా దైవనామ స్మరణ, ఖుర్‌ఆన్ పఠన ఆరాధనల్లో గడపాలని అన్నారు. ప్రకృతి వనరులైన గాలి, నీరు, సూర్యరశ్మి ఏవిధంగా మానవాళి సొంతమో ఖుర్‌ఆన్ గ్రంథమూ అందరి సొంతమని, ఇది ఏ ఒక్కరి సొత్తూ కాదని ఆయన అన్నారు. అనంతరం జమాఅతె ఇస్లామీ హింద్ హైదరాబాద్ సభ్యురాలు అర్జుమన్ద్ రిజ్వి సాహెబా మాట్లాడుతు రంజాన్ మాసం అందరికి శుభాలు. క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రంజాన్ నెల అన్నారు. ఉపవాసాల ప్రత్యేకత, జకాత్ ప్రాముఖ్యత గురించి ముస్లిం మహిళలందరికి అవగాహన ఉండాలన్నారు.రంజాన్ నెలలో ఉపవాసం ఉంటు గర్వం, ఈర్ష్య, చాడీలు చెప్పడం, అసత్యాన్ని పలకడం, అసత్యాన్ని ఆచరించడం మాననివారు ఉపవాసం పాటిస్తున్నట్లు కాదన్నారు. అందుకే ప్రతి వ్యక్తి భక్తిశ్రద్ధలతో ఉపవాసం పాటించాలని అన్నారు. రంజాన్ నెలలో ఉపవాసాలు ఉంటూ ఏ విధంగా అయితే సత్కార్యాలు ధానధర్మాలు చేస్తున్నాము మిగతా కాలంలో కూడా అలాగే ఉండాలని అన్నారు.అనంతరం జమాఅతె ఇస్లామి హింద్ సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, నార్త్ అధ్యక్షురాలు హుస్సేన్ బి , సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం ,వెస్ట్ అధ్యక్షురాలు ఫర్జానా రమజాన్ నెల గొప్పతనం మరియు మహిళలు పాటించవలసిన నియమాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ జిల్లా మహిళా పబ్లిక్ రిలేషన్ కన్వీనర్ హాజీరా సదప్ ,కో కన్వీనర్ జహిరా, సెంట్రల్ ఉపాధ్యక్షురాలు షాజియా , సభ్యులు సైదా భాను , గౌసియా , వహెదా , ఆరిఫా, అతియా, సమీనా , రాఫిఖా, ఖాసిమ షాహిన్, నస్రీన్ , నసీమున్నిసా,తస్లీమ్ సుల్తానా, అబిదా సల్మా , అఫ్‌రోజ్, నూరీ అఫ్శ , అయిషా , సుమయ్య, ఫర్జానా,ఫాతిమా, సీమ అతహర్, సల్మ అఫ్ రోజ్, నూర్జహన్, షభానా, సబిహే పాల్గొన్నారు.




## గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలి

- మహిళా సర్పంచుల శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్, ఫిబ్రవరి 17 ( సమయం న్యూస్) :** పల్లెల సర్వతోముఖాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తూ, మహిళా శక్తి సామర్థ్యాలను చాటాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులకు జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా సర్పంచుల అధికారాలు, విధులు, బాధ్యతల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. ఐదు రోజుల పాటు కొనసాగే శిక్షణా తరగతులను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. అన్ని రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలనే సదుద్దేశ్యంతో స్థానిక సంస్థలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మహిళా సర్పంచులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని, గ్రామాలలో సమర్ధవంతమైన పాలనను అందిస్తూ రిజర్వేష న్లకు సార్ధకత చేకూర్చాలని హితవు పలికారు. గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, గ్రామ ప్రథమ పౌరులుగా గౌరవాన్ని పెంపొ ందించకోవాలని, ఇది భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులకు ఆస్కారం కల్పిస్తుందని అన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వ యంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయా లని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచులపై ఉందని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపా యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, కస్తుర్బా గాంధి విద్యాలయాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు వంటి వాటిని సందర్శిస్తూ, ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి వాటిని సవరించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల ప్రగతి కోసం సర్పంచ్ లకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. బాల్య వివాహాలు వంటి దురాచారాల నిర్మూలనకు కృషి చేయాల న్నారు. ఎమే కమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో నెల కొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనను ఏర్పర్చు కుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు. పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చు కోవచ్చని అన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, వినూత్న ఆలోచనలతో పల్లెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని సూచించారు. సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన 10 మంది సర్పంచులను ఉత్తమ సర్పంచులుగా ఎంపిక చేసి సన్మానిస్తామని ప్రకటించారు. ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గంగాదేవిపల్లి సందర్శనకు అధ్యయన యాత్ర కోసం పంపిస్తామని అన్నారు. శిక్షణా తరగతులలో చెప్పే ప్రతి అంశాన్ని చక్కగా ఆకళింపు చేసుకుని, గ్రామాలలో సమర్ధవంతమైన పాలనను అందిస్తూ ప్రతి ఒక్కరూ ఉత్తమ సర్పంచులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా పంచాయతీ అధికారి డి.శ్రీనివాస్ రావు, ఏ.ఓ రాజాబాబు, డీ.ఎల్.పీ.ఓలు, ఆయా గ్రామాల మహిళా సర్పంచులు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.





## అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడ్డ రేషన్ బియ్యం

**ఈ నెల 25న వేలం వేయనున్న జిల్లా పౌర సరఫరా అధికారి బాల్ రాజ్**

**నారాయణపేట, ఫిబ్రవరి,17(సమయం న్యూస్) :** 25.02.2026న రేషన్ బియ్యం వేలం నారాయణపేట జిల్లాలో అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన రేషన్ బియ్యాన్ని ఈ నెల 25న వేలం వేయనున్నట్లు జిల్లా పౌర సరఫరా అధికారి బాల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. (644.67) క్వింటాళ్ల బియ్యాన్ని వేలం వేస్తున్నందున టెం డర్ దారులు ఈ నెల 18. 02. 2026 నుంచి 21 .02.2026 తేది లోపు రూ. 25,0 00/- డీడీ చెల్లించి పాల్గొనా లని వారు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘంలో సభ్యులుగా చేరండి.

● సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల ,ఫిబ్రవరి: 17: (సమయం న్యూస్) :** ఈరోజు మొయినాబాద్ మండల పరిధిలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో అమావాస్య సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం భవన నిర్మాణ కార్మిక సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు ముంజ గళ్ళ ప్రభుదాస్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరంతరం సిఐటియు పోరాటం చేస్తుందని అన్నారు. భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఉందని కార్మికులందరూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఇన్సూరెన్స్ కార్డు తీసుకోవాలని ఇన్సూరెన్స్ కార్డు ఉంటే కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే వెల్ఫేర్ బోర్డు నుంచి ఆర్థిక సహకారం అందుతుందని అన్నారు మొయినాబాద్ మండల పరిధిలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులు సిఐటియు సభ్యులుగా చేరాలని లేబర్ ఇన్సూరెన్స్ కార్డు తీసుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ాఖీ× డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్,భవన నిర్మాణ కార్మిక సంఘం నాగిరెడ్డి గూడ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు కర్ర వెంకటయ్య, జీనుగుంట అశోక్, మహేందర్ మల్లేష్ పాల్గొన్నారు.

## షాబాద్ లో మహాశివరాత్రి మల్లన్న జాతర



**చేవెళ్ల ,ఫిబ్రవరి: 17: ( సమయం న్యూస్) :** షాబాద్ మండలంలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో జరుగుతున్న మహాశివరాత్రి పండుగలో భాగంగా మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ భీమ్ భారత్ , స్వామివారి ప్రత్యేక పూజలో పాలుగోన్నారు.వారు మాట్లాడుతూ ఈ గుడికి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందని ఇక్కడ భక్తులు వారి వారి కోరికలు తీర్చుకోవడానికి ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు పెద్ద ఎత్తున తరలి వస్తారు , ఈ జాతరలో ఎద్దుల బండ్లను గుడి చుట్టూ తింపడం ఆనవాయితీగా జరుగుతుంది. ఇక్కడి భక్తులకు ఎంతో నమ్మకంగా ఉన్నటువంటి ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయడంలో తమ వంతు కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు సుధాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, కుమ్మరి చెన్నయ్య, యాదయ్య, మహేందర్ గౌడ్,అశోక్, సందీప్, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, విష్ణువర్ధన్ రెడ్డి ,నర్సింలు గౌడ్, కిషోర్, రఫీక్, లింగం, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు మరియు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగింది.ద

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన వేడుకలు.



**చేవెళ్ల ,ఫిబ్రవరి :17 ( సమయం న్యూస్) :** షాబాద్ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి షాబాద్ మండల గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వార్డు మెంబర్లు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కెసిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

## డబుల్ బెడ్రూం లలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ఫిబ్రవరి17( సమయం న్యూస్).:** నర్సాపూర్ పట్టణంలో ఉన్న డబుల్ బెడ్రూం లను మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,ఆర్డీవో మైపాల్ రెడ్డి,తహసిల్దార్ శ్రీనివాస్ , హౌసింగ్ డిఈలతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. నర్సాపూర్ పట్టణంలో ఉన్న డబుల్ బెడ్రూం లలో పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేసి , అర్హతగల లబ్ది దారులను కోసం టీంలు వేసి లబ్ది దారులకు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టు సోదరుడికి ఘన నివాళి

● రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత"



**చేవెళ్ల, ఫిబ్రవరి 17:( సమయం న్యూస్) :** ఇటీవల గుండెపోటుతో మరణించిన షాబాద్ మండల మాజీ ఆంధ్రప్రభ రిపోర్టర్ కడుమూరి రాములు సంస్మరణ సభ మండలంలోని రిపోర్టర్ల సంఘం తరపున, రిపోర్టర్ల సంఘం అధ్యక్షులు రామచంద్రయ్య గారి ఆధ్వర్యంలో మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని ఎంఎస్ గార్డెన్‌లో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జ్ పామెన భీంభరత్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డితో కలిసి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన వాళులర్పించారు. అనంతరం కడుమూరి రాములు కుటుంబానికి మధుసూదన్ రెడ్డి,భీంభరత్ , షాబాద్ మండలం కురుమ సంఘం, బిజెపి మండల పార్టీ తరపున, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా భీంభరత్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు సమాజం కోసం నిరంతరం శ్రమిస్తారని, తమ కుటుంబాన్ని కూడా పక్కనపెట్టి త్యాగం చేసే వృత్తి వారిదని పేర్కొన్నారు. 40 ఏళ్లు దాటిన ప్రతి రిపోర్టర్ తప్పనిసరిగా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. రాములు మంచితనానికి మారుపేరని స్మరించుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు, హెల్త్ కార్డుల విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, చెన్నయ్య, హోప్ ఫౌండేషన్ కొండ విజయ్ పాల్గొన్నారు. సీనియర్ రిపోర్టర్లు, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సలీం, కార్యదర్శి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ రెడ్డి, షాబాద్ మండల సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, షాబాద్, చేవెళ్ల ,ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొని రాములు కుటుంబానికి ధైర్యాన్ని నింపారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ఫిబ్రవరి17( సమయం న్యూస్).:** ఫిబ్రవరి 19న మెదక్, 20న నర్సాపూర్ నియోజకవర్గాల్లో నిర్వహిం చేసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఇందుకోసం పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ ఆధ్వర్యంలో బంజారా సంఘం నాయకులతో ఏర్పాటుచేసిన సమీక్షలో అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బంజారా సంఘం నాయకులు మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు నియోజకవర్గాల్లోని శాసనసభ్యులను ఆహ్వానించుకొని ప్రజా ప్రతినిధులు ప్రభుత్వపరంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చించారు. మెదక్, నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రాలలో శాసనసభ్యుల ద్వారా ఈ కార్యక్రమం చేపట్టాలని, పెద్ద ఎత్తున శోభాయాత్రలు, సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో బంజారా గిరిజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ 1 అధికారులు సిద్ధిపేట జిల్లా అధ్యాయానికి రాక

● జిల్లా లో అమలు జరుగుతున్న పథకాలు వివరించిన జిల్లా కలెక్టర్ కే హైమావతి.



**సిద్ధిపేట ఫిబ్రవరి17( సమయం న్యూస్).:** గ్రామ పాలన వ్యవస్థను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి మొదటి బ్యాచ్ గ్రూప్ వన్ అధికారులకు సూచించారు. మంగళవారం, బుధవారం రెండు రోజులు జిల్లాలోని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామ పాలన వ్యవస్థల పనితీరును, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించే పర్యట నలో భాగంగా మంగళవారం జిల్లాకు చేరుకున్న ప్రొబిషన రీ డిప్యూటీ కలెక్టర్లు, డీఎస్పీలు, ఎక్సైజ్ సూపరింటిండెంట్లు, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు, గ్రేడ్ 2 మున్సిపల్ కమిషనర్లు మొత్తం 37 మందితో కూడిన గ్రూప్ వన్ మొదటి బ్యాచ్ అధికారులకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను తెలియజేశారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల ద్వారా గ్రామ పాలన వ్యవస్థ పనితీరు, త్రాగునీరు సరఫరా, గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా స్థానికంగా ఉపాధి, మహిళా సంఘాలకు ఐకెపి ద్వారా ప్రోత్సాహం, వైద్య ఆరోగ్య సేవలు, అంగన్వాడి ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య విధానం, పాఠశాల విద్య, గురుకులాలు, ఇతర సంక్షేమ వసతి గృహాలు, జాతీయ, రాష్ట్ర, గ్రామీణ మున్సిపల్ రహదారులు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, మార్కెటింగ్ తదితర అంశాలపై ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా శిక్షణ గ్రూప్ వన్ అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి గ్రామాలు ప్రతిరూపమని అన్నారు. గ్రూప్ వన్ అధికారులు భవిష్యత్తులో ప్రజలకు మంచి పాలను అందించేందుకు ఈ క్షేత్రస్థాయి పర్యటన చాలా ఉపయోగపడుతుందని, గ్రామీణ పరిపాలన వ్యవస్థనే ప్రధానమైన మన దేశంలో తప్పనిసరిగా గ్రామీణ పరిపాలన విధానాన్ని మరియు గ్రామ పంచాయతీలకు వచ్చే ఆదాయము, ప్రజల సేవ కోసం చేసే వ్యయం వివరాలను ప్రత్యక్షంగా పరిశీలిం చాలని అన్నారు. అన్ని రకాల రికార్డ్లను గ్రామపంచాయతీ లెవల్లో పరిశీలించాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత కోసం అమలు చేస్తున్న పరిశుద్ధ కార్యక్రమాలు, పల్లె ప్రకృతి వనాలు, శెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీలు, మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా వ్యవస్థ, అంగన్వాడి, విద్యా, వైద్యం, మహిళా సంఘాలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, రహదారులు, పాడి పరిశ్రమ తదితర అన్ని వివరాలను సమగ్రంగా పరిశీలించడంతోపాటు త్రాగునీరు సరఫరాలో ముఖ్య పాత్ర పోషిస్తున్న మల్లన్న సాగర్ వద్ద మంగోల్ లో ఉన్న దేశంలోనే అతిపెద్ద గ్రామీణ ప్రాంతాలకు త్రాగునీరు అందించే వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్లాంటును పరిశీలించాలని, దాని పక్కనే హైదరాబాద్ మహానగరానికి త్రాగునీరు సరఫరా చేసేందుకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. అనంతరం మొదటి బ్యాచ్ గ్రూప్ వన్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు బయలుదేరి వెళ్లారు. వీరు వెంట మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రతినిధులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

## ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఫిబ్రవరి17( సమయం న్యూస్) :** మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటరు మ్యాపింగ్ నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటరు ప్రోజెని మ్యాపింగ్‌లో మరింత వేగవంతం చేయాలని సూచించారు. 2002 వివరాలతో ప్రస్తుత వివరాలను సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను అమలు చేయాలని, రోజు వారీగా మ్యాపింగ్ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రోజెని మ్యాపి ంగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవె న్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.